

PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 63 | ఆదివారం 14, జూన్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

# టిడిపికే "రెడ్డి" గారి సేవలు

**- అధికారంలోనూ, ప్రతిపక్షంలోనూ పార్టీకి అండగా...**
**- పరిస్థితి ఏదైనా విధేయత తన నైజం**
**- పార్టీ బలోపేతమే లక్ష్యం,,**
**- సొంత సొమ్ముతో పార్టీ కార్యక్రమాలు**
**- రెండవ సారి టిడిపి మండల అధ్యక్షులు గా రికార్డు**
**- పెనగలూరు ప్రజల ప్రజా సేవలో యంజెర్ల**
**- చంద్రబాబు సైనికుడిగా టీడీపీ మండల అధ్యక్షుడు యంజర్ల నారాయణ రెడ్డి**
**- పార్టీ కోసం సొంత నిధులు**
**- కరోనా కష్టకాలంలో పేదలకు అండగా నిలిచి ప్రజల మన్ననలు పొందిన నాయకుడు**



ఏపీ బ్యూరో (ప్రజా సీమ) :

**రాజకీయాల్లో పదవులు, అధికారం కోసం కాకుండా ప్రజల సేవ కోసం పనిచేసే నాయకులు చాలా అరుదుగా కనిపిస్తారు. అలాంటి నాయకుల్లో ప్రముఖంగా నిలిచే వ్యక్తి తెలుగుదేశం పార్టీ పెనగలూరు మండల అధ్యక్షుడు యంజర్ల నారాయణ రెడ్డి. పార్టీ పట్ల అచంచలమైన నిబద్ధత, ప్రజల పట్ల సేవాభావం, కార్యకర్తల పట్ల ఆప్యాయతతో ఆయన స్థానిక రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు.తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో యంజర్ల నారాయణ రెడ్డి ఎన్నో సంవత్సరాలుగా కృషి చేస్తున్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి గ్రామంలో కార్యకర్తలను సమన్వయం చేస్తూ, పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ముందుంటున్నారు. పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ కార్యకర్తలకు మార్గనిర్దేశం చేస్తున్నారు.**

**అధికారమైన ప్రతిపక్షమైన టిడిపి బలోపేతమే లక్ష్యం,,**

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనూ,



ప్రతిపక్షంలో ఉన్న కష్టకాలంలోనూ పార్టీని విడిచిపెట్టకుండా జెండాను ఎత్తిపట్టిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయనపై ఎన్ని ఒత్తిడులు వచ్చిన సందర్భాల్లో కూడా ఆయన ధైర్యంగా నిలబడి కార్యకర్తలకు ధైర్యం చెబుతూ అండగా నిలిచారు. ప్రతిపక్ష కాలంలో ఎన్నో ఇబ్బందులు ఎదురైనా పార్టీ సిద్ధాంతాలపై విశ్వాసాన్ని కోల్పోకుండా నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు.ముఖ్యంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణలో తన సొంత నిధులను వెచ్చించడం ఆయన ప్రత్యేకత. పార్టీ సమావేశాలు, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, మహానాడు, నిరసన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, గ్రామస్థాయి సమావేశాలు వంటి అనేక కార్యక్రమాలకు తన వ్యక్తిగత నిధులను ఖర్చు చేస్తూ కార్యకర్తలకు అండగా నిలిచారు. పార్టీ కోసం సమయాన్ని మాత్రమే కాకుండా తన ఆర్థిక వనరులను కూడా వినియోగించడం ద్వారా నిజమైన పార్టీ కార్యకర్తగా, నాయకుడిగా గుర్తింపు పొందారు.

కార్యకర్తల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం యంజర్ల నారాయణ రెడ్డి నాయకత్వంలోని గొప్ప లక్షణం. కార్యకర్తల కుటుంబాల్లో ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి సహాయం అందించడం, అవసరమైన ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా కార్యకర్తల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. పార్టీ అభివృద్ధికి కార్యకర్తలే వెన్నెముక అనే నమ్మకంతో ఆయన ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటున్నారు.




**పేదల సంక్షేమమే ధ్యేయం**

రాజకీయాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ఆయన ముందుంటారు. పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం, విద్యార్థులకు విద్యా ప్రోత్సాహం కల్పించడం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి తన వంతు సహాయం అందించడం, వృద్ధులకు అవసరమైన సహకారం చేయడం వంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సహాయం కోసం వచ్చిన వారిని నిరాశపరచకుండా తనకు చేతనైన సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని ప్రజలు చెబుతున్నారు.

**కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా**

ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి సమయంలో యంజర్ల నారాయణ రెడ్డి చేసిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి. లాక్‌డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాల ను గుర్తించి



వారికి నిత్యావసర సరుకులు, బియ్యం, కూరగాయ లు, ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. అనేక కుటుంబాలకు తన సొంత నిధులతో ఆర్థిక సహాయం అందించి వారి జీవనోపాధికి అండగా నిలిచారు.

కరోనా బారిన పడిన వారికి. అవసరమైన మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. కరోనా సమయంలో ఎవరూ ఆకలితో ఉండకూడదనే సంకల్పంతో నిర్వహించిన సేవా కార్యక్రమాలు ప్రజల ప్రశంసలను పొందాయి. ఆ క్లిష్ట సమయంలో రాజకీయాలకు అతీతంగా ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని చేసిన సేవలు ఆయన మానవత్వానికి నిదర్శనంగా నిలిచాయి.

**ఆధ్యాత్మిక సేవల్లోనూ ముందంజ**

ప్రజా సేవతో పాటు ఆధ్యాత్మిక సేవలను కూడా తన బాధ్యతగా భావించే యంజర్ల నారాయణ రెడ్డి అనేక దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించారు. మండల పరిధిలోని పలు ఆలయాల నిర్మాణం, పునర్నిర్మాణం, మరమ్మతులు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు విరాళాలు అందిస్తూ భక్తి భావాన్ని చాటుకున్నారు. ఆలయ ఉత్సవాలు, అన్నదాన కార్యక్రమాలు మరియు ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు కూడా ఆర్థిక సహాయం అందించారు. గ్రామాల్లోని దేవాలయాలు సామాజిక ఐక్యతకు కేంద్రాలుగా ఉండాలనే ఉద్దేశంతో ఆయన పలు సందర్భాల్లో ఉదారంగా విరాళాలు అందించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా ప్రజల్లో సాంప్రదాయ విలువలు, సంస్కృతి పరిరక్షణకు కృషి చేస్తున్నారు.

**మండల, గ్రామాభివృద్ధికి నిరంతర కృషి**

గ్రామాల్లో అభివృద్ధి కోసం కూడా యంజర్ల నారాయణ రెడ్డి నిరంతరం ప్రజల సమస్యలని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పాటుపడుతున్నారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని సంబంధిత శాఖల అధికారులతో చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేయడం ఆయన సేవా దృక్పథాన్ని ప్రతిబింబిస్తోంది.

**పార్టీ ఆశయాల సాధనలో కీలక పాత్ర**




తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కూడా ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడం వంటి అంశాల్లో ఆయన కృషి ప్రశంసనీయమైనది. మండల స్థాయిలో పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి కారణంగా కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తన సమస్యలుగా భావించి పనిచేయడం వల్ల ఆయనపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగింది.



**పార్టీ కోసం ఎందాకైనా**

స్వార్థం లేకుండా, సేవా భావంతో, సొంత నిధులను వెచ్చిస్తూ పార్టీ కోసం, ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న యంజర్ల నారాయణ రెడ్డి నేటి రాజకీయాల్లో ఆదర్శ నాయకుడిగా నిలుస్తున్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఒకే విధమైన నిబద్ధతతో పార్టీకి సేవ చేయడం ఆయన ప్రత్యేకత. పార్టీ కోసం, పేదల కోసం, కార్యకర్తల కోసం, దేవాలయాల అభివృద్ధి కోసం, కరోనా కష్టకాలంలో ప్రజల కోసం చేసిన సేవలు ఆయనను ప్రజల మనిషిగా నిలబెట్టాయి. ప్రజా సేవకు అంకితమైన ఆయన ప్రయాణం భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. మొత్తానికి టిడిపిలో రెడ్డి గారి సేవలు పలు ప్రశంసలు అందుకుంటున్నాయి. అందుకే వరుసగా రెండవసారి పెనగులూరు టిడిపి మండల అధ్యక్షుడిగా అధిష్టానం అవకాశం కల్పించింది అంటే ఆయన పనితీరుపై అధిష్టానానికి ఉన్న నమ్మకానికి నిదర్శనం.



PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక
ఆదివారం 14-6-2026


# బిఎల్ఓలకు తక్షణ సాంకేతిక శిక్షణ అవసరం

**- ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో గందరగోళాన్ని నివారించాలి**
**- ప్రజల సందేహాల నివృత్తికి వైసీపీ వార్‌రూమ్ ఏర్పాటు**
**- వైసీపీ మదనపల్లె ఇంచార్జి ఎస్.నిస్సార్ అహమ్మద్ వెల్లడి**



మదనపల్లె (ప్రజా సీమ) : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్)పై ప్రజలు భయపడన వసరం లేదు కానీ అప్రమత్తంగా ఉండాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఎన్.నిసార్ అహమ్మద్ పేర్కొన్నారు.శనివారం స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదైన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా,సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల యంత్రాంగంపై ఉందన్నారు.అయితే ప్రస్తుతం జరుగు తున్న ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో బూత్ లెవల్ అధికారులకు తగిన శిక్షణ,స్పష్టమైన మార్గదర్శకాలు అందించాలని లేకపోతే నామమాత్రపు శిక్షణతో క్షేత్రస్థాయికి పంపడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరించారు.ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లను అనుసంధానించే ప్రక్రియల్లో పొరపాట్లు చోటుచేసుకోవడం,ఎర్త్స్ లో డేటా నమోదు సమస్యలు,యాప్‌లలో సాంకేతిక లోపాలు,విధివిధానాలపై స్పష్టత లేక పోవడం వల్ల అర్హులైన ఓటర్ల వివరాలు తప్పుగా నమోదయ్యే ప్రమాదం కనిపిస్తోందన్నారు.ఈ పరిస్థితి కొనసాగితే అర్హులైన ఓటర్ల హక్కులు దెబ్బతినే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నెల రోజుల పాటు బిఎల్ఓలకు ఇతర పనులు అప్పచెప్పకుండా,సర్ ప్రక్రియలోనే నిమగ్నం చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలకు సర్ ప్రక్రియకు సంబంధించిన సందేహాల నివృత్తి కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున మదనపల్లెలో ప్రత్యేక వార్‌రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కార్యాలయ పని వేళల్లో సర్,ఈఆర్ఎంఎన్,ఎన్.వి.ఎన్.పి,ఓటరు మ్యాపింగ్,ఓటరు నమోదు,సవరణలకు సంబంధించిన సమస్యలు,సందేహాలపై ఎవరైనా సంప్రదించవచ్చునన్నారు.వైకాపా మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి మాట్లాడుతూ సెల్ఫ్ మ్యాపింగ్,ప్రొజెనీ మ్యాపింగ్,యాడ్ ప్రొజెనీ,(ఎలక్టరల్ రోల్ మానేజ్మెంట్ సిస్టం) వంటి సాంకేతిక అంశాలపై చాలామంది బిఎల్ఓలకు పూర్తి అవగాహన లేకపోవడం వల్ల ప్రజలకు సరైన సమాచారం అందడం లేదన్నారు.అలాగే,ఎన్నికల సంఘం అందుబాటులో ఉంచిన (నేషనల్ ఓటర్ల సర్వీస్ పోర్టల్) ద్వారా ఓటర్లు తమ పేరు,ఎపిక్ నంబర్,పోలింగ్ స్టేషన్,దరఖాస్తుల స్థితి వంటి వివరాలను స్వయంగా పరిశీలించుకునే అవకాశం ఉన్నప్పటికీ,దీనిపై సరైన అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు.గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది ఓటర్లకు ఎన్.వి.ఎస్.పి వినియోగంపై అవగాహన లేక వారు పూర్తిగా బిఎల్ఓలపై ఆధార పడాల్సి వస్తోందన్నారు.జిల్లా ఎస్.సి సెల్ నాయకుడు ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లను అనుసంధానించే ప్రక్రియల్లో పొరపాట్లు చోటుచేసుకోవడం,డేటా నమోదు సమస్యలు,యాప్‌లలో సాంకేతిక లోపాలపై స్పష్టత లేకపోవడం వల్ల అర్హులైన ఓటర్ల వివరాలు తప్పుగా నమోదయ్యే ప్రమాదం కనిపిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,పట్టణ బూత్ కమిటీ అధ్యక్షులు ఎన్.నవాజ్, మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి మహేష్ బాబు,మదనపల్లె రూరల్ మండలం బూత్ కమిటీ అధ్యక్షులు చిప్పిలి మల్లికార్జున రెడ్డి,ప్రసాద్ బాబు,ఈశ్వర్ నాయక్,యూనస్,వేణు గోపాల్,కేశవ యాదవ్,జావీద్,కొత్తపల్లి నాగార్జున నాయుడు,వడిగల శ్రీకాంత్,మధు,షేక్ జబి,మొహమ్మద్ ఖాన్,ఖిజ్రి,ఫిరోజ్ బాషాలు పాల్గొన్నారు.

# హెల్పింగ్ మైండ్స్ సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం

**- సినీనటి శివాని నాగారం ప్రశంసలు**
**- ముందస్తు రక్తదాతలు శుభాకాంక్షలు తెలిపిన కథానాయికి**



మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లెకు విచ్చేసిన లిటిల్ హార్ట్స్ ఫేమ్ శివాని నాగారంను శనివారం హెల్పింగ్ మైండ్స్ బృందం మర్యాదపూర్వకంగా కలిసి తమ సంస్థ అందిస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు.ఈ సందర్భంగా సినీనటి శివాని నాగరం మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువతీ,యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని,రక్తదాతలు ప్రత్యక్ష దేవుళ్లతో సమానమని జూన్ 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ముందస్తుగా రక్తదాతలు అందరికీ ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు.హెల్పింగ్ మైండ్స్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఉద్దేశించి ఆమె అభినందించారు.సినీనటి శివాని నాగరంతో కలిసి హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్ధిక్ అండ్ సంస్థ సభ్యుడు సభ్యుడు కమ్మల ఆనంద్ బ్లడ్ డ్రాప్స్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు.జూన్ 14న మదనపల్లి మెట్రో కాంప్లెక్స్ వద్ద ఉచిత రక్త వర్గీకరణతోపాటు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.18 ఏళ్లు నిండి ఆరోగ్యంగా ఉన్న వారు రక్తదానం చేయాలని హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్ధిక్ కోరారు.

# మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ పార్థివ దేహానికి శ్రద్ధాంజలి

**-టిడిపి రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి**



సిద్ధవటం( ప్రజా సీమ):వయసు పైబడి అనారోగ్యాలతో మృతి చెందిన మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ గజ్జల కొండుగారి పెద్ద ఎల్లారెడ్డి (90) పార్థివ దేహానికి శనివారం ఉదయం టిడిపి రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు మండలంలోని మాచుపల్లి గ్రామంలోని మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ గజ్జల కొండ గారి ఎల్లారెడ్డి శుక్రవారం రాత్రి తన నివాసంలో మృతి చెందాడు ఆయన పార్థివ దేహానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నేతలు పాల్గొన్నారు

# మంత్రి లోకేష్ ఆశయ సాధనే నారా లోకేష్ యువసేన (కువైట్) లక్ష్యం

**- అటహాసంగా సంస్థ లోగో ఆవిష్కరణ కార్యక్రమం**
**- హాజరైన మాలేపాటి సురేష్ బాబు నాయుడు,మద్దిన ఈశ్వర్ నాయుడు**








మదనపల్లె (ప్రజా సీమ) : టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆశయాలకు అనుగుణంగా నారా చంద్రబాబు నాయుడు బాటలో నడుస్తూ ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుని,కువైట్‌లో నారా లోకేష్ యువసేనను ఏర్పాటు చేశారు.లోకేష్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో కువైట్‌లో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా,ఇబ్బంది ఎదురైనా వారికి అండగా నిలవడమే ఈ సంస్థ సంకల్పం.ఈ నేపథ్యంలో శనివారం సంస్థ లోగో ఆవిష్కరణ కార్యక్రమాన్ని షేక్ జిలాని బాషా,కొండామర్రి శ్రీహరి నాయుడు,రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాలేపాటి సురేష్ బాబు నాయుడు,ప్రవాసాంధ్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దిన ఈశ్వర్ నాయుడు,ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షులు విచ్చేసి తమ చేతుల మీదుగా లోగోను ఆవిష్కరించారు.అలాగే సంస్థ స్థాపించిన మొదటి రోజే ఒక సేవా కార్యక్రమంతో ముందుకు వెళ్లాలనే ఉద్దేశ్యంతో విధి నిర్వహణలో ప్రమాదానికి గురై చేతికి శస్త్రచికిత్స చేయించుకున్న ఒక కార్మికునికి ఎన్ఆర్ఐ టీడీపీ,నారా లోకేష్ యువసేన తరఫున రూ. 15,000 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.మొదటి రోజునే సేవా కార్యక్రమంతో ప్రారంభించడం మాకు ఎంతో ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు. ఇందులో నటసింహం నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను కూడా అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు.భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను విస్తృతం చేసి,ప్రజలకు అండగా నిలవడానికి నారా లోకేష్ యువసేన ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని వారు స్పష్టం చేశారు.ఈ సంస్థను మరింత ముందుకు తీసుకెళ్లడానికి అందరి సహకారం,ఆశీస్సులు, మద్దతు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ముందుండి విజయవంతంగా నిర్వహించిన ప్రజల కోసం కాదరూన్ కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.వారి నాయకత్వం,సహకారం మరియు మార్గదర్శకత్వం ఈ కార్యక్రమం విజయానికి ఎంతో దోహదపడ్డాయన్నారు.ఈ కార్యక్రమంలో రవికుమార్ (ఒప్రా),రమేష్,సురేష్, శివ,సుధాకర్,కోటయ్య, శివ, శ్రీనివాసులు,నందా,చిన్న,శంకర,గోపాల్ ,మణికంఠ,శివశంకర్, ముబారక్,శివయ్య,ఈశ్వరయ్య,కేటీర్ 220 యూట్యూబర్ మహమ్మద్ అలీ,హనీఫ్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేస్తాం..!

**-రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి -హౌసింగ్ పథకంలో అక్రమాలపై విచారణ -ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డితో కలిసి.. బొల్లవరం హౌసింగ్ లేఅవుట్ పరిశీలన, లబ్దిదారులతో ముఖాముఖి**






ప్రొద్దుటూరు, జూన్ 12: పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, గత ప్రభుత్వ హయాంలో హౌసింగ్ పథకం అమలులో చోటుచేసుకున్న అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి అర్హులందరికీ న్యాయం చేస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు.హౌగురువారం ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని బొల్లవరం హౌసింగ్ లేఅవుట్‌ను ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డితో కలిసి సందర్శించిన మంత్రి అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... "పేదలకు సొంత ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు కాదు.. వారి జీవితానికి భద్రత, గౌరవం అన్నారు. ప్రొద్దుటూరులో ఒక్క అర్హుడూ ఇల్లు లేకుండా ఉండకూడదన్నదే మా సంకల్పం" అన్నారు.గతంలో హౌసింగ్ పథకం అమలులో అనేక అవకతవకలు జరిగాయని, లబ్ధిదారుల ఎంపిక, ప్లాట్ల కేటాయింపు, గృహ నిర్మాణాల నిర్వహణలో అక్రమాలు చోటుచేసుకున్నాయని తమ దృష్టికి వచ్చిందన్నారు. ముఖ్యంగా మెప్మా మహిళా సంఘాలకు సంబంధించిన నిధుల వినియోగంలో సుమారు రూ.48 కోట్ల మేర గోల్‌మాల్ జరిగినట్లు ఫిర్యాదులు అందాయని, వాటిపై సమగ్ర విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. వాస్తవాలను వెలికితీసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, పేదల కోసం కేటాయించిన నిధులను దుర్వినియోగం చేసిన వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు."పేదల కోసం ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి సరైన లబ్ధిదారునికే చేరాలి. గతంలో ఎక్కడైనా అన్యాయం

# భూగర్భ జలాల పెంపుదలకు రీఛార్జ్ బావుల నిర్మాణం చేపట్టాలి --జిల్లా కలెక్టర్

గన్నవరం: జూన్ 13: జిల్లాలో భూగర్భ జలాల మట్టాన్ని పెంపొందించి భవిష్యత్ నీటి అవసరాలకు స్థిరమైన పరిష్కారం అందించాలనే లక్ష్యంతో చేపట్టిన రీఛార్జ్ బావుల నిర్మాణాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. గన్నవరం మండలం ముస్తాబాద్ గ్రామంలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన రీఛార్జ్ బావి (రీఛార్జ్ షాఫ్ట్/ఇంజెక్షన్ వెల్) పనులను జిల్లా కలెక్టర్ శనివారం ఉదయం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అమలు విధానం, నిర్మాణ వ్యయం, భూగర్భ జలాల పునరుద్ధరణకు కలిగే ప్రయోజనాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూగర్భ జలాల వినియోగం అధికంగా ఉండే ప్రాంతాల్లో, ప్రీ-మాన్సూన్ కాలంలో భూగర్భ జల మట్టం ఆరు మీటర్ల కంటే లోతులో ఉన్న గ్రామాలను గుర్తించి రీఛార్జ్ బావుల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఒక్కో రీఛార్జ్ షాఫ్ట్ నిర్మాణానికి సుమారు రూ. 2 లక్షల వ్యయం అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భూగర్భ జలాల స్థాయిని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలలో భాగంగా ముస్తాబాద్ గ్రామంలో జల ధార జలహారతి కార్యక్రమం కింద ఈ పైలట్ ప్రాజెక్టును పూర్తి చేసినట్లు అధికారులు వివరించారు. ప్రాజెక్టు అమలులో పొందిన అనుభవాలను సమీక్షించి, భూగర్భ జల శాఖ గుర్తించిన ఇతర అనుకూల ప్రాంతాల్లో కూడా ఇటువంటి రీఛార్జ్ బావుల నిర్మాణాన్ని చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించార. రీఛార్జ్ బావి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు, సలహాలు జారీ చేశారు. వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి సమర్థవంతంగా చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముస్తాబాద్ గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అనంతరం జిల్లా కలెక్టర్ గన్నవరం మండలం ముస్తాబాద్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద జరుగుతున్న ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న పంటబోదె పూడికతీత పనులను పరిశీలించిన కలెక్టర్, అక్కడ పనిచేస్తున్న ఉపాధి కూలీలతో మాట్లాడారు. వారికి వేతనాలు సకాలంలో అందుతున్నాయా, పనుల నిర్వహణలో ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
దినపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగు దినపత్రిక



# వైసీపీ అబద్ధ ప్రచారాలు, అసత్య ర్యాలీలతో ప్రజలను మోసం చేయలేరు

## -స్టేట్ డైరెక్టర్ డాక్టర్. నాగూరు. వీరభద్రుడు



సిద్ధవటం(ప్రజా సీమ): రాజంపేట నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి నిర్వహించిన ర్యాలీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాకుండా రాజకీయ ఉనికిని కాపాడుకునే ప్రయత్నమేనని ఏపీ స్టేట్ నూర్ బాషా /దూదేకుల కో ఆపరేటివ్ ఫైనాల్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్. వీరభద్రుడు విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు. రెండేళ్లలోనే ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన వంటి రంగాల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విశేష పురోగతి సాధించిందన్నారు. అలాగే రాష్ట్ర మంత్రి నారా లోకేష్ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, విద్యా రంగంలో సంస్కరణలు తీసుకురావడం, ఆధునిక సాంకేతికతతో పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తోందని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని అభివృద్ధి అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, అనేక అంశాలపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన నాయకులు నేడు ర్యాలీల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అన్నమయ్య ప్రాజెక్టు విషయంలో జరిగిన విషాద ఘటనపై, ఇసుక విధానంపై వచ్చిన విమర్శలపై, భూ వ్యవహారాలపై వచ్చిన ఆరోపణలపై ప్రజలకు సమాధానం చెప్పకుండా ప్రస్తుతం నీతులు చెప్పడం హాస్యాస్పదమన్నారు. ప్రజల కోసం పనిచేసే నాయకత్వం నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, నరేంద్ర మోదీలదని, అభివృద్ధి మరియు సంక్షేమమే వారి లక్ష్యమని తెలిపారు. ప్రజా తీర్పుతో తిరస్కరించబడిన నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాల్సింది పోయి అబద్ధ ప్రచారాలు, అసత్య ర్యాలీలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు. "ప్రజల నమ్మకంతో ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అభివృద్ధి మార్గంలో ముందుకు సాగుతోంది. అబద్ధాల ర్యాలీలు, తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసం చేయడం ఇక సాధ్యం కాదు. ప్రజలే అంతిమ న్యాయనిర్ణేతలు" అని డాక్టర్. నాగూరు వీరభద్రుడు స్పష్టం చేశారు.

# బిఎల్ఓ లు 90 శాతం ఓటర్ మ్యాపింగ్ పూర్తి చేయాలి

## -రాజంపేట సబ్ కలెక్టర్ భావన









సిద్దవటం( ప్రజా సీమ )బిఎల్ఓ లు 90 శాతం ఓటర్ మ్యాపింగ్ పూర్తి చేయాలని రాజంపేట సబ్ కలెక్టర్ భావన ఆదేశించారు. మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పార్వతీపురంలో శనివారం బిఎల్ఓ లు నిర్వహించిన ఓటర్ మ్యాపింగ్ ను సబ్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిద్దవటం మండలంలో ఎంత శాతం మేరకు ఓటర్ మ్యాపింగ్ పూర్తయ్యిందని తహసీల్దార్ విజయ్ కుమార్ ను అడుగ్గా 77.8 శాతం పూర్తయ్యిందని తెలిపారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సిద్దవటం మండలంలో శనివారం, ఆదివారం ఎలక్షన్ సంబంధించి స్పెషల్ కంపెండెన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్ఐఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఈనెల 15 నుంచి రేపు నెల 14 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. బిఎల్ఓలు వారి పరిధిలోని పోలింగ్ స్టేషన్ లోని బూత్ లెవెల్ ఏజెంట్స్ సంప్రదించి ఓటర్ మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. ఎస్ఐఆర్ కన్నా ముందు ఓటర్ మ్యాపింగ్ చేస్తున్నారని ఓటర్ మ్యాపింగ్ 90 శాతం పూర్తి చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కుమార్, బిఎల్ఓ లు పాల్గొన్నారు.

# వైసీపీ అబద్ధ ప్రచారాలు, అసత్య ర్యాలీలతో ప్రజలను మోసం చేయలేరు

## -టిడిపి రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి




సిద్ధవటం (ప్రజా సీమ):రాజంపేట నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి నిర్వహించిన ర్యాలీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాకుండా రాజకీయ ఉనికిని కాపాడుకునే ప్రయత్నమేనని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఆత్మకూరు నియోజకవర్గ పరిశీలకులు, శనివారపు మోహన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు. రెండేళ్లలోనే ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన వంటి రంగాల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విశేష పురోగతి సాధించిందన్నారు. అలాగే రాష్ట్ర మంత్రి నారా లోకేష్ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, విద్యా రంగంలో సంస్కరణలు తీసుకురావడం, ఆధునిక సాంకేతికతతో పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తోందని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని అభివృద్ధి అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, అనేక అంశాలపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన నాయకులు నేడు ర్యాలీల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అన్నమయ్య ప్రాజెక్టు విషయంలో జరిగిన విషాద ఘటనపై, ఇసుక విధానంపై వచ్చిన విమర్శలపై, భూ వ్యవహారాలపై వచ్చిన ఆరోపణలపై ప్రజలకు సమాధానం చెప్పకుండా ప్రస్తుతం నీతులు చెప్పడం హాస్యాస్పదమన్నారు. ప్రజల కోసం పనిచేసే నాయకత్వం నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, నరేంద్ర మోదీలదని, అభివృద్ధి మరియు సంక్షేమమే వారి లక్ష్యమని తెలిపారు. ప్రజా తీర్పుతో తిరస్కరించబడిన నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాల్సింది పోయి అబద్ధ ప్రచారాలు, అసత్య ర్యాలీలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు. "ప్రజల నమ్మకంతో ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అభివృద్ధి మార్గంలో ముందుకు సాగుతోంది. అబద్ధాల ర్యాలీలు, తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసం చేయడం ఇక సాధ్యం కాదు. ప్రజలే అంతిమ న్యాయనిర్ణేతలు" అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఆత్మకూరు నియోజకవర్గం పరిశీలకులు, శనివారపు మోహన్ రెడ్డి స్పష్టం చేశారు.

# నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ వర్సిటీతో మిట్స్ వర్సిటీ అవగాహన ఒప్పందం

## - వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి


మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ మరియు భారత ప్రభుత్వ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జాతీయ ప్రాముఖ్యత కలిగిన నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ (ఎన్ఎఫ్ఎస్‌యూ),గాంధీనగర్,గుజరాత్ మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదిరినట్లు మిట్స్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ శనివారం తెలిపారు. ఈ అవగాహన ఒప్పందంపై ఎన్ఎఫ్ఎస్‌యూ గాంధీనగర్ క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.ఓ.జునారే మరియు మిట్స్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా ఫోరెన్సిక్ సైన్స్,సైబర్ సెక్యూరిటీ,డిజిటల్ ఫోరెన్సిక్స్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,డేటా సైన్స్,క్రిమినాలజీ,సైబర్ లా వంటి ఆధునిక మరియు అత్యంత ప్రాధాన్య రంగాల్లో సంయుక్త విద్యా,పరిశోధన మరియు వృత్తిపరమైన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా మిట్స్ యూనివర్సిటీ విద్యార్థులు,అధ్యాపకుల ఎక్స్‌చేంజ్ ప్రోగ్రామ్స్, నిపుణుల ఉపన్యాసాలు,సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు,జాతీయ మరియు అంతర్జాతీయ సదస్సులు,వర్క్‌షాప్‌లు,ఇంటర్న్‌షిప్‌లు,పరిశోధనా ప్రచురణలు,కన్సల్టెన్సీ సేవలు,పరిశోధన విద్యార్థుల



సహ-పర్యవేక్షణ మొదలైన కార్యక్రమాలు అమలు చేయబడతాయన్నారు. పోలీసు శాఖ,దర్యాప్తు సంస్థలు,న్యాయ అమలు సంస్థలు మరియు ఫోరెన్సిక్ నిపుణుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సైబర్ భద్రత మరియు డిజిటల్ ఫోరెన్సిక్స్ రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఒప్పందం దోహదపడుతుందన్నారు. ఈ ఒప్పందం ద్వారా ఈ రెండు ప్రతిష్టాత్మక విద్యాసంస్థల నైపుణ్యం,వనరులు మరియు పరిశోధన సామర్థ్యాల సమన్వయంతో పరిశోధన,ఆవిష్కరణలు,నైపుణ్యాభివృద్ధి మరియు పరిశ్రమ,విద్యా రంగాల అనుసంధానానికి మరింత బలం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ సి.ఎస్.ఈ - సైబర్ సెక్యూరిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బ్రహ్మ ప్రకాష్ మరియు నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ సి.డి జడేజా అధ్యాపకులు,అధికారులు పాల్గొన్నారు.

# హౌసింగ్ అక్రమాలపై ఉక్కుపాదం..!!

## -హౌసింగ్ శాఖ సమీక్ష సమావేశంలో అధికారులకు మంత్రి పార్థసారథి సీరియస్ వార్నింగ్..! -సెప్టెంబర్ నాటికి పెండింగ్ ఇళ్లు పూర్తి చేయాలి -స్వాహా చేసిన నిధుల రికవరీకి చర్యలు..





ప్రొద్దుటూరు,(ప్రజా సీమ): గతంలో హౌసింగ్ శాఖలో జరిగిన అవకతవకలు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా వేలాది మంది పేద లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మండిపడ్డారు. శనివారం మధ్యాహ్నం ప్రొద్దుటూరు ఆర్‌డబి అతిథి గృహంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి.. స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డితో కలిసి జిల్లా హౌసింగ్, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. హౌసమావేశంలో.. హౌసింగ్ లేఅవుట్లలో గృహ నిర్మాణాల పురోగతి, పెండింగ్ పనులు, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా సమీక్షించిన మంత్రి, గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించబోమని స్పష్టం చేశారు. "గత ప్రభుత్వ హయాంలో కొంతమంది అధికారులు, సిబ్బంది చేసిన నిర్వాకం వల్ల పేదలు నష్టపోయారని.. పేదల కోసం కేటాయించిన నిధులు దుర్వినియోగం అయ్యాయనే ఆరోపణలు వస్తున్నాయి. జరిగిన ప్రతి అక్రమంపై విచారణ జరిపి స్వాహా చేసిన కోట్ల రూపాయలను తిరిగి రికవరీ చేయాలని మంత్రి ఆదేశించారు. మెప్మా మహిళా సంఘాలు, హౌసింగ్ నిర్మాణాలకు సంబంధించిన నిధుల వినియోగంపై వచ్చిన ఫిర్యాదులను ప్రస్తావిస్తూ, ప్రజాధనం దుర్వినియోగం చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమన్నారు. బాధ్యులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మాధవరం శ్రీ శీతల గంగమ్మ తల్లిని దర్శించుకున్న మండల తాసిల్దార్







సిద్ధవటం (ప్రజా సీమ) :మండలంలోని మాధవరం 1 పార్వతీపురం గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ శీతల గంగమ్మ అమ్మవారిని శనివారం సాయంత్రం మండల తాసిల్దార్ విజయ్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా తాసిల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రతి కుటుంబానికి కలిగి ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బండి ఓబులేసు, సుబ్బరాయుడు మురళి రాయల్ , తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 20వ మదనపల్లెకు సీఎం చంద్రబాబు రాక

**- జలధార కార్యక్రమానికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూమిపూజ**
**- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి**
**- అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన**




మదనపల్లె (ప్రజా సీమ) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మదనపల్లె నియోజకవర్గం,చీకిలబైలు చెరువు వద్ద జలధార పథకం కింద చెరువుల సుందరీకరణ పనులకు భూమిపూజ చేయనున్నారని మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా స్పష్టం చేశారు.ఇందులో భాగంగా శనివారం ఆయన ప్రభుత్వ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు.చీకలబైలు చెరువు పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన మదనపల్లె అభివృద్ధికి దోహదపడే విధంగా నిర్వహించడంతోపాటు విజయవంతం చేయడానికి జిల్లా కలెక్టర్ ఎస్పీ మరియు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించడం,సమీక్ష చేయడం జరిగిందని తెలిపారు.మదనపల్లె నియోజక వర్గ అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.మదనపల్లె జిల్లాను ఏర్పాటు చేసిన అనంతరం మొదటిసారిగా మదనపల్లెకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తున్న నేపథ్యంలో వారికి ఘనంగా స్వాగతం పలికి జయప్రదం చేయడంతోపాటు మదనపల్లె అభివృద్ధికి ప్రణాళికలను వారి ముందు తీసుకు వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు.అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లెను ఏర్పాటు చేసిన అనంతరం మరింతగా వసతులు సౌకర్యాలు మెరుగుపరచాల్సిన అవసరం చాలా ఉందని,ఆ విధంగా వాటిని సమకూర్చేలా ముఖ్యమంత్రి సహకారాన్ని కోరి ముందుకు సాగుతామని తెలిపారు.

# వైకాపాది తుగ్లక్ పాలన అయితే... తెదేపాది ప్రజా రంజక పాలన

**-వైకాపా ఎంపీ మేడా,ఎమ్మెల్యే ఆకేపాటిపై ధ్వజమెత్తిన చమర్తి -ఫేక్ పార్టీ,ఫేక్ న్యూస్ లను గొడ్డలి పార్టీ ప్రచారం చేస్తుంది -వెన్నుపోటుకు రెండు సంవత్సరాలు కాదు. -వైకాపా నరహంతకుల నుండి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు స్వేచ్ఛ లభించి రెండు సంవత్సరాలు. -మీది జాబులెస్ క్యాలెండర్ - మాది జాబ్ క్యాలెండర్. -మీది అమ్మవడి కటింగ్స్ - మాది తల్లికి వందనం ర్యాంకింగ్స్ -మీది అన్నమయ్య ప్రాజెక్టు విధ్వంసం - మాది పునర్నిర్మాణం. -మీది ఇసుక మాఫియా - మాది ఉచిత ఇసుక -మీది సైకో తరహా పాలన - మాది సంక్షేమ భరోసా - రాజంపేట తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**




రాజంపేట(ప్రజా సీమ): వైకాపా ఫేక్ ప్రచారాలు,ఫేక్ పథకాలతో ప్రజలను మభ్యపెట్టి తుగ్లక్ పాలన కంటే వైసీపీ పాలన మించిపోయిందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు విమర్శించారు. శనివారం నాడు నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో చమర్తి మాట్లాడుతూ రెండేళ్లలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ప్రజా రంజక పాలనను అందించడంతో ప్రజలు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీ నాయకులు,కలిసి సంబరాలు చేసుకుంటే వైకాపా నాయకులు సిగ్గు లేకుండా వెన్నుపోటుకు రెండేళ్లు అంటూ రోడ్లమీదకి రావడం దారుణమని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతిని 30 వేల ఎకరాల్లో నిర్మిస్తామని చెప్పిన వైకాపా ప్రభుత్వం మాట మార్చి మూడు రాజధానిలంటూ డైవర్షన్ రాజకీయాలు చేసి,చివరకు రాజధాని లేకుండా చేశారని మళ్ళీ ఇప్పుడు తెరపైకి తీసుకువచ్చి కులాలు ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్నారని జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.అంతేకాకుండా వారు మాట్లాడుతూ పోలవరాన్ని పక్కదారి పట్టించడమే కాకుండా రాష్ట్రంలో ఇసుక,భూమధ్య మాఫియాలకు తెరలేపి కోట్ల రూపాయలను దండుకొని రాష్ట్రంలో ఫ్రాక్షనకు తెరలేపారని తీవ్ర స్వరంతో ఘాటును విమర్శలను చేశారు.అదేవిధంగా గత వైకాపా ప్రభుత్వం అమ్మ వాడి పేరు పెట్టి కుటుంబంలోని ఒక విద్యార్థికి 15000 ఇస్తే, అదే కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది విద్యార్థులు చదువుకుంటే అంత మందికి తల్లికి వందనం పథకం అందజేస్తుందన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల నిధులను పక్కకు మళ్ళిస్తే కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులను కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందని చమర్తి గుర్తు చేశారు.వైకాపా రాజ్యసభ ఎంపీ మేడా, ఎమ్మెల్యే ఆకేపాటి,మాజీ ఎమ్మెల్యే మల్లికార్జున్ రెడ్డి పై చమర్తి ఘాటు వ్యాఖ్యలు రాజంపేట విషయానికొస్తే వైకాపా నాయకులు లక్షల ఎకరాల ప్రభుత్వ భూములను,ఆక్రమించుకున్నారని జగన్ మోహన్ రాజు ఆరోపించారు. ముఖ్యంగా అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోవడానికి మాజీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి కీలక పాత్ర ఉందని ఆయన తెలియజేశారు.కేవలం ఇసుకను దోచుకునేందుకు నదిలో వారి టిప్పర్లు,హిటాచీలు ఉండడంతో ఫీంఛా ప్రాజెక్ట్ గేట్లు ఎత్తినప్పటికీ అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు ఎత్తనివ్వకుండా చేసి డ్యామ్ కొట్టుకుపోవడానికి కారణమయ్యారని దీంతో పదుల సంఖ్యలో అమాయక ప్రజలు మృతి చెందగా వేల సంఖ్యలో పశుపక్షాదులు కొట్టుకుపోయాయని జగన్ మోహన్ రాజు గారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మానానికి చర్యలు చేపడుతుందని,ఈ నేపథ్యంలో మద్రాస్ ఐఐటి వారితో ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి 4.76 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహానికి అనుగుణంగా డ్యాం డిజైన్లు జరుగుతున్నాయని త్వరలో, పునర్నిర్మాణం చేసేందుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. మేడా మల్లికార్జున్ రెడ్డి రాజకీయ పార్టీలలో,కుల సంఘాలలో చిచ్చులు పెడుతూ రాజకీయాలు చేస్తున్నారని మేడా మల్లికార్జున్ రెడ్డికి ఇది ఏమాత్రం తగదని హెచ్చరించారు.వెంటనే ఆయన ఏ పార్టీలో ఉన్నారో స్పష్టంగా తెలుసుకోవాలని చెప్పారు. వైకాపా ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి రాజంపేట మండలంలో వేల ఎకరాల ప్రభుత్వ భూములను దోచుకుంటే, మేడ మల్లికార్జునరెడ్డి నందలూరు మండలంలో వారి కుటుంబ సభ్యుల పేరుతో ఆకేపాటికి ఏమాత్రం తగ్గకుండా భూములను ఆక్రమించుకున్నారని జగన్ మోహన్ రాజు విమర్శించారు. వైకాపా నాయకులు ఇరువురు ఆక్రమించుకున్న భూములను వెలుగులోకి తీసుకువచ్చి పేద ప్రజలకు పంపిణీ చేసేందుకు తాము ప్రయత్నిస్తే సిగ్గు లేకుండా కోర్టుకు వెళ్లి అడ్డుపడలేదని వైకాపా నాయకులను ప్రశ్నించారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామ ఎత్తిపోతల పథకం పనులను నాసిరకంగా నిర్మించి ఆ పథకాన్ని ఎందుకు పనికిరాకుండా చేస్తే,కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 13 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి ఎత్తిపోతల పథకం పనులను ప్రారంభించేందుకు రంగం సిద్ధం చేసిందని.జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అదేవిధంగా రాజంపేటలో వైకాపా అక్రమాలపై అభివృద్ధిపై తాము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని మీరు సిద్ధమా అంటూ చమర్తి సవాల్ విసిరారు. మీరు చేసిన అరాచకాలకు,ఫ్యాక్షన్ రాజకీయాలకు గత ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితం చేసిన ఇంకా సిగ్గు లేకుండా రోడ్లపైకి వచ్చి వెన్నుపోటుతో ర్యాలీలు నిర్వహిస్తూ ప్రజలను మభ్యపెట్టడం చూస్తుంటే మీరు ఎంతకు దిగజారారో స్పష్టంగా అర్థం అవుతుందని ఆయన తెలియజేశారు.అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి రెండు సంవత్సరాలుగా అసెంబ్లీకి పోకుండా, జీతం తీసుకుంటూ ఓటేసిన ప్రజలకు వెన్నుపోటు పొడవలేదా అంటూ చమర్తి విమర్శించారు.ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్‌రాజు,మాజీడైరెక్టర్ మోదుగుల పెంచలయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బ నరసయ్య నాయుడు,మాజీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ నాయుడు,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,ఒంటిమిట్టజడ్పిటిసిముద్దుకృష్ణారెడ్డి,మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు, ఒంటిమిట్ట సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు,ఫీ-ఫోర్ మార్గదర్శకులు ఉద్దండం సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.


# వ్యక్తి మృతి నివాళులు అర్పించిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డి.



రైల్వే కోడూరు (ప్రజా సీమ ): కోడూరు మండలం అబ్బినాయుడు పల్లి వాసి జమ్మి సుబ్రమణ్యం రెడ్డి అకస్మాత్తుగా మృతి చెందారు విషయం తెలుసుకున్న రాష్ట్ర వైసీపీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్ వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వజారెడ్డి, గ్రామానికి చేరుకొని సుబ్రహ్మణ్యం రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాబు నాయుడు, రెడ్డియ్య రెడ్డి మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేస్తాం..!

**-రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**
**-హౌసింగ్ పథకంలో అక్రమాలపై విచారణ**
**-ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డితో కలిసి.. బొల్లవరం హౌసింగ్ లేఅవుట్ పరిశీలన, లబ్దిదారులతో ముఖాముఖి**


ప్రొద్దుటూరు, జూన్ 12: పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, గత ప్రభుత్వ హయాంలో హౌసింగ్ పథకం అమలులో చోటుచేసుకున్న అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి అర్హులందరికీ న్యాయం చేస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. గురువారం ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని బొల్లవరం హౌసింగ్ లేఅవుట్‌ను ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డితో కలిసి సందర్శించిన మంత్రి అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... "పేదలకు సొంత ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు కాదు.. వారి జీవితానికి భద్రత, గౌరవం అన్నారు. ప్రొద్దుటూరులో ఒక్క అర్హుడూ ఇల్లు లేకుండా ఉండకూడదన్నదే మా సంకల్పం" అన్నారు.గతంలో హౌసింగ్ పథకం అమలులో అనేక అవకతవకలు జరిగాయని, లబ్ధిదారుల ఎంపిక, ప్లాట్ల కేటాయింపు, గృహ నిర్మాణాల నిర్వహణలో అక్రమాలు చోటుచేసుకున్నాయని తమ దృష్టికి వచ్చిందన్నారు. ముఖ్యంగా వెప్మా మహిళా సంఘాలకు సంబంధించిన నిధుల వినియోగంలో సుమారు రూ.48 కోట్ల మేర గోల్‌మాల్ జరిగినట్లు ఫిర్యాదులు అందాయని, వాటిపై సమగ్ర విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. వాస్తవాలను వెలికితీసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, పేదల కోసం కేటాయించిన నిధులను దుర్వినియోగం చేసిన వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు."పేదల కోసం ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి సరైన లబ్ధిదారునికే చేరాలి. గతంలో ఎక్కడైనా అన్యాయం

# రైల్వే సౌత్ కోస్ట్ జిఎం సందీప్ మత్తూర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తల్లెం భరత్ కుమార్ రెడ్డి

**-పలు రైల్వే సమస్యలను జిఎం దృష్టికి తీసుకువెళ్లిన తల్లెం**



కడప జిల్లా రాజంపేట ( ప్రజా సీమ ) రాజంపేట రైల్వే స్టేషన్ కు శనివారం నాడు రైల్వే సౌత్ కోస్ట్ జనరల్ మేనేజర్ సందీప్ మత్తూర్ విచ్చేసి అమృత్ భారత్ స్కీమ్ పరిధిలో జరుగుతున్న పనులను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుంతకల్ రైల్వే డిఆర్ యుసిసి సభ్యులు, వైసిపి రాయలసీమ జోన్ బూత్ కమిటీ కన్వీనర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి సందీప్ మత్తూర్ ను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం తల్లెం భరత్ కుమార్ రెడ్డి పలు సమస్యలను ఆయన దృష్టికి వినతి పత్రం రూపంలో తీసుకువెళ్లి వివరించారు. అనంతరం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి రైల్వే స్టేషన్లో కొన్నిచోట్ల బ్రిడ్జిలను సరిగ్గా నిర్మించకపోవడం మరియు వాటి యొక్క నిర్మాణ పురోగతి పనుల గురించి పూర్తి వివరాలతో తెలియజేయడం జరిగింది. ఉమ్మడి కడప జిల్లాలోని రాజంపేట రైల్వే కోడూరు ఎర్రగుంట్ల మధ్య బెంగళూరు కు పోవడానికి మరియు కోడూరు రాజంపేట కడప ఎర్రగుంట్ల మరియు తాడిపత్రి అనంతపురం గుత్తి గుంతకల్ ధర్మవరం మీదుగా బెంగళూరుకు పోవుటకు రైలు రాకపోకలను ఏర్పాటు చేయాలని, పుల్లంపేట శెట్టిగుంట రైల్వే స్టేషన్ కు నంద్యాల - రేణిగుంట డెమో ట్రైన్ స్టాపింగ్ ఇవ్వవలసిందిగా తెలియజేస్తూ, నందలూరు అండర్ బ్రిడ్జి నెంబర్ 111 సరైనటువంటి నిర్మాణం జరగలేదని ,భవిష్యత్తు కార్యక్రమం లో భాగంగా రద్దీని దృష్టిలో పెట్టుకొని నేషనల్ హైవే 716 కు అనుసంధానంగా ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేసి తద్వారా ప్రఖ్యాత గడించిన శ్రీ సౌమ్యనాథ స్వామి గుడికి వెళ్లడానికి వీలుగా ఉంటుందని , అంతేకాకుండా ట్రాఫిక్ నియంత్రణకు అడ్డుకట్ట వేయచ్చని తెలిపారు. ముఖ్యంగా వందే భారత్ రైలు రేణిగుంట వరకు మాత్రమే పరిమితమైన తరుణంలో రేణిగుంట రైల్వే కోడూరు రాజంపేట కడప మీదుగా హైదరాబాద్ వరకు మరియు విజయవాడ, విశాఖపట్నం రైల్వే స్టేషన్లకు ఇదే మార్గంలో వందే భారత్ రైళ్లను పొడిగించే విధంగా చర్యలు చేపట్టాలని, నందలూరు రైల్వే స్టేషన్ కి వాటరింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలని, గూడూరు విజయవాడ ప్యాసింజర్ రైలును రేణిగుంట మీద కడప వరకు పొడిగించవలసిందిగా కోరారు. నిర్మించినటువంటి రైల్వే అండర్ బ్రిడ్జిలకు సన్ రూఫ్ లను ఏర్పాటు చేసి ప్రయాణికుల యొక్క రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చేయాలని తెలిపారు. అన్నమయ్య జిల్లా పీలేరు రైల్వే స్టేషన్ పరిధిలో ఉన్న 759 బ్రిడ్జిలో ఎంపీ నిధులతో బ్రిడ్జి రోడ్డు వేసుకునే దానికి అనుమతులు మంజూరు చేయాలని తెలియజేస్తూ కోలాపూర్ ట్రైన్ స్టాపింగ్ పలు రైల్వే స్టేషన్లో లేదని వాటిని కూడా పునరుద్ధరించాలని తెలుపుతూ రేణిగుంట నంద్యాలకు ఉదయం సమయంలో ఒక డెమో ట్రైన్ ను ప్రయాణికుల ప్రయాణ సౌకర్యార్థం ఏర్పాటు చేసి ప్రజలకు రైలు ద్వారా రాకపోకలను చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన వినతిపత్ర రూపంలో తెలియపరచడం జరిగింది.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# ఫీజుల దోపిడీపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మౌనం ఎందుకు?

## -తమిళనాడు తరహాలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి



మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్..పీలేరు :( ప్రజాసీమ )భారతదేశంలోని తమిళనాడు, గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి అనేక రాష్ట్రాలు ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించడానికి ప్రత్యేక చట్టాలు, ఫీజు నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపశమనం కల్పిస్తున్నప్పుడు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరించడం ఆందోళనకరమని మాలమహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ విమర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల ఫీజులను నియంత్రించే చట్టాన్ని వెంటనే తీసుకురావాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే ప్రైవేట్ పాఠశాలలు, కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచుతున్నప్పటికీ ప్రభుత్వం ఎటువంటి నియంత్రణ చర్యలు తీసుకోవడం లేదు. అడ్మిషన్ ఫీజులు, డెవలప్‌మెంట్ ఫీజులు, బిల్డింగ్ ఫండ్, ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు, ప్రత్యేక ఫీజుల పేరుతో తల్లిదండ్రుల నుండి వేలాది రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు.నారాయణ, చైతన్య, భాష్యం వంటి కార్పొరేట్ విద్యాసంస్థలు అధికార పార్టీలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నాయనే అభిప్రాయం ప్రజల్లో బలంగా ఉందని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజు దోపిడీని అరికట్టాల్సిన ప్రభుత్వం, వాటిని నియంత్రించకుండా ఉండటం వెనుక కారణం ఏమిటని ప్రశ్నించారు.తమిళనాడు తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో స్వతంత్ర ఫీజు నియంత్రణ కమిషన్ ఏర్పాటు చేయాలి ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల గరిష్ఠ ఫీజులను ప్రభుత్వం నిర్ణయించాలి అక్రమ ఫీజులు, డొనేషన్లు, బిల్డింగ్ ఫండ్లు, ఇతర రహస్య వసూళ్లను నిషేధించాలి. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి నాణ్యమైన ఉచిత విద్య అందించాలి.”విద్య హక్కు -- వ్యాపారం కాదు””“కార్పొరేట్ విద్యా దోపిడీకి చెక్ పెట్టండి -- ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు

# పెట్రోలు, డీజిల్ ధరల పెరుగుదల నేపథ్యంలో ఆటో చార్జీల పెంపు

## -ప్రయాణికుల సహకారం కోరిన బిస్మిల్లా ఆటో యూనియన్

పీలేరు ( ప్రజాసీమ ):పీలేరు పట్టణంలోని బిస్మిల్లా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణంలో ఆటో డ్రైవర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీలేరు మార్కెట్ యార్డ్ చైర్మన్, బిస్మిల్లా ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు పురం రామ్మూర్తి, ఐఎన్టీయూసీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు రత్నకుమార్, ఉమ్మడి జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ ప్రసాద్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బోదేశావల్లి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం మరియు పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగిన నేపథ్యంలో ఆటో డ్రైవర్లు, ఆటో యజమానులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బ్యాంకులు, ఫైనాన్షియర్ల వద్ద తీసుకున్న రుణాలకు వడ్డీలు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొందని, కుటుంబ పోషణ, పిల్లల చదువులు భారంగా మారాయని అన్నారు.ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు అందిస్తున్న రూ.10 వేల ఆర్థిక సహాయం వాహనాల చలానాలు, రెన్యూవల్ ఖర్చులకే సరిపోతోందని, విధిలేని పరిస్థితుల్లో ఆటో చార్జీలను పెంచాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఆటోల్లో ప్రయాణించే ప్రజలే తమకు దేవుళ్లని, ప్రయాణికులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు



రత్నకుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్, బిస్మిల్లా ఆటో యూనియన్ పట్టణ గౌరవాధ్యక్షులు పురం రామ్మూర్తి మాట్లాడుతూ, పెరిగిన ఇంధన ధరలు, వాహనాల నిర్వహణ వ్యయాలను దృష్టిలో ఉంచుకుని ఆటో చార్జీల పెంపు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.యూనియన్ సభ్యులు వెల్లడించిన వివరాల ప్రకారం, కొత్త చార్జీలు 2026 జూన్ 13వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి.పట్టణ పరిధిలో కనీస ఆటో బాడుగను రూ.40గా, షేర్ ఆటో టికెట్ ధరను రూ.20గా నిర్ణయించినట్లు ప్రకటించారు అలాగే ప్రతి ఆటోకు కొత్త ధరల స్టిక్కర్ను అన్ని ఆటోలకు అంటించారు.ఆటో డ్రైవర్ల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయాన్ని ప్రయాణికులు అర్థం చేసుకుని సహకరించాలని బిస్మిల్లా ఆటో యూనియన్ నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో పీలేరు పట్టణ ఉపాధ్యక్షులు ఏ హరినాధ నాయకులు ఆర్కాట్ దినేష్ బాబు జిలాని వెంకటేష్ సురేషు తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ ఓల కు తక్షణమే సాంకేతిక అందించాలి

## -ఓటర్ల లిస్ట్ ను జియో ట్యాగింగ్ చేసి ఆన్ మ్యాప్ ను అన్ని పార్టీల బి ఎల్ ఏ కు అందుబాటులో ఉంచాలి

## -సర్ పై ప్రజలలో సందేహాలు నివృత్తి చేయాలి

రైల్వే కోడూరు ( ప్రజా సీమ ): ప్రతి నియోజకవర్గంలోని ఓటర్ల వివరాలను సంబంధిత బీఎల్ఓలు (దీూాలు) జియో ట్యాగింగ్ చేసి సర్ పై ప్రజలలో వున్న అపోహలను తొలగిస్తూ , ఓటర్ల వివరాలను జియో ట్యాగింగ్ చేసి పారదర్శకమైన ఓటరు జాబితాలను రూపొందిస్తే ఎన్నికల ప్రక్రియ మరింత విశ్వసనీయంగా ఉంటుందని ఓటర్లు కోరుకుంటున్నారు. అలాగే ఆయా ఓటరు జాబితాలను అన్ని రాజకీయ పార్టీల బీఎల్ఏలకు (దీూాలు) అందుబాటులో ఉంచడం ద్వారా పార్టీలకు తమ కార్యాచరణను సమర్థవంతంగా నిర్వహించుకునేందుకు సౌలభ్యం కలుగుతుందని ప్రజలు కోరుకుంటున్నారు .బీఎల్ఓలు, రెవెన్యూ అధికారులు పరస్పర సమన్వయంతో ఈ ప్రక్రియను చేపట్టి, జియో ట్యాగింగ్ ఆధారంగా రూపొందించిన ఓటరు జాబితాలను అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు.


# రైల్వే సౌత్ కోస్ట్ జిఎం సందీప్ మత్తూర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తల్లెం భరత్ కుమార్ రెడ్డి

## -పలు రైల్వే సమస్యలను జిఎం దృష్టికి తీసుకువెళ్లిన తల్లెం

కడప జిల్లా రాజంపేట ( ప్రజా సీమ ) రాజంపేట రైల్వే స్టేషన్ కు శనివారం నాడు రైల్వే సౌత్ కోస్ట్ జనరల్ మేనేజర్ సందీప్ మత్తూర్ విచ్చేసి అమృత్ భారత్ స్కీమ్ పరిధిలో జరుగుతున్న పనులను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుంతకల్ రైల్వే డిఆర్ యుసిసి సభ్యులు, వైసిపి రాయలసీమ జోన్ బూత్ కమిటీ కన్వీనర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి సందీప్ మత్తూర్ ను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం తల్లెం భరత్ కుమార్ రెడ్డి పలు సమస్యలను ఆయన దృష్టికి వినతి పత్రం రూపంలో తీసుకువెళ్లి వివరించారు. అనంతరం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి రైల్వే స్టేషన్లో కొన్నిచోట్ల బ్రిడ్జిలను సరిగ్గా నిర్మించకపోవడం మరియు వాటి యొక్క నిర్మాణ పురోగతి పనుల గురించి పూర్తి వివరాలతో తెలియజేయడం జరిగింది. ఉమ్మడి కడప జిల్లాలోని రాజంపేట రైల్వే కోడూరు ఎర్రగుంట్ల మధ్య బెంగళూరు కు పోవడానికి మరియు కోడూరు రాజంపేట కడప ఎర్రగుంట్ల మరియు తాడిపత్రి అనంతపురం గుత్తి గుంతకల్ ధర్మవరం మీదుగా బెంగళూరుకు పోవుటకు రైలు రాకపోకలను ఏర్పాటు చేయాలని, పుల్లంపేట శెట్టిగుంట రైల్వే స్టేషన్ కు నంద్యాల - రేణిగుంట డెమో ట్రైన్ స్టాపింగ్ ఇవ్వవలసిందిగా తెలియజేస్తూ, నందలూరు అండర్ బ్రిడ్జి నెంబర్ 111 సరైనటువంటి నిర్మాణం జరగలేదని ,భవిష్యత్తు కార్యక్రమం లో భాగంగా రద్దీని దృష్టిలో పెట్టుకొని నేషనల్ హైవే 716 కు అనుసంధానంగా ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేసి తద్వారా ప్రఖ్యాత గడించిన శ్రీ సౌమ్యనాథ స్వామి గుడికి వెళ్లడానికి వీలుగా ఉంటుందని , అంతేకాకుండా ట్రాఫిక్ నియంత్రణకు అడ్డుకట్ట వేయచ్చని తెలిపారు. ముఖ్యంగా వందే భారత్ రైలు రేణిగుంట వరకు మాత్రమే పరిమితమైన తరుణంలో రేణిగుంట రైల్వే కోడూరు రాజంపేట కడప మీదుగా హైదరాబాద్ వరకు మరియు విజయవాడ, విశాఖపట్నం రైల్వే స్టేషన్లకు ఇదే మార్గంలో వందే భారత్



రైళ్లను పొడిగించే విధంగా చర్యలు చేపట్టాలని, నందలూరు రైల్వే స్టేషన్ కి వాటరింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలని, గూడూరు విజయవాడ ప్యాసింజర్ రైలును రేణిగుంట మీద కడప వరకు పొడిగించవలసిందిగా కోరారు. నిర్మించినటువంటి రైల్వే అండర్ బ్రిడ్జిలకు సన్ రూఫ్ లను ఏర్పాటు చేసి ప్రయాణికుల యొక్క రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చేయాలని తెలిపారు. అన్నమయ్య జిల్లా పీలేరు రైల్వే స్టేషన్ పరిధిలో ఉన్న 759 బ్రిడ్జిలో ఎంపీ నిధులతో బ్రిడ్జి రోడ్డు వేసుకునే దానికి అనుమతులు మంజూరు చేయాలని తెలియజేస్తూ కోలాపూర్ ట్రైన్ స్టాపింగ్ పలు రైల్వే స్టేషన్లో లేదని వాటిని కూడా పునరుద్ధరించాలని తెలుపుతూ రేణిగుంట నంద్యాలకు ఉదయం సమయంలో ఒక డెమో ట్రైన్ ను ప్రయాణికుల ప్రయాణ సౌకర్యార్థం ఏర్పాటు చేసి ప్రజలకు రైలు ద్వారా రాకపోకలను చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన వినతిపత్ర రూపంలో తెలియపరచడం జరిగింది. ఇవన్నీ ఎంతో ఓపిగ్గా, సహృదయంతో విన్న జిఎం సందీప్ మత్తూర్ వీటన్నిటిపై దృష్టి సారిస్తామని ఒక ప్రణాళిక తయారు చేసి వీలైనంత మేరకు అందుబాటులోకి తెస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు భరత్ కుమార్ రెడ్డి తెలియజేశారు..



# శ్రీ శ్రీ శ్రీ మందగిరి శనీశ్వరునికి ప్రత్యేక పూజలు

## -ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ


సిద్ధవటం ప్రజా సీమ :కడప చెన్నై జాతీయ రహదారిలోని మందగిరి శనేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు మండలంలోని కనుమలోపల్లి గ్రామం సమీపన వెలిసిన శ్రీ మందగిరి శనీశ్వరుని ఆలయంలో శని త్రయోదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ మాట్లాడుతూ శని త్రయోదశి సందర్భంగా శనీశ్వరునికి తైలాభిషేకం వంటి విశేష పూజలు నిర్వహించామని వివిధ దోషాలు ఉన్నవారు శనీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తే శని గ్రహ తొలగిపోతుందని తెలిపారు మండల ఎస్సై హారిక ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు

# హౌసింగ్ అక్రమాలపై ఉక్కుపాదం..!!

## -హౌసింగ్ శాఖ సమీక్ష సమావేశంలో అధికారులకు మంత్రి పార్థసారథి సీరియస్ వార్నింగ్..!

## -సెప్టెంబర్ నాటికి పెండింగ్ ఇళ్లు పూర్తి చేయాలి

## -స్వాహా చేసిన నిధుల రికవరీకి చర్యలు..





ప్రొద్దుటూరు,(ప్రజా సీమ): గతంలో హౌసింగ్ శాఖలో జరిగిన అవకతవకలు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా వేలాది మంది పేద లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మండిపడ్డారు.శనివారం మధ్యాహ్నం ప్రొద్దుటూరు ఆర్‌డబి అతిథి గృహంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి.. స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డితో కలిసి జిల్లా హౌసింగ్, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.హౌసమావేశంలో.. హౌసింగ్ లేఅవుట్లలో గృహ నిర్మాణాల పురోగతి, పెండింగ్ పనులు, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా సమీక్షించిన మంత్రి, గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించబోమని స్పష్టం చేశారు.“గత ప్రభుత్వ హయాంలో కొంతమంది అధికారులు, సిబ్బంది చేసిన నిర్వాకం వల్ల పేదలు నష్టపోయారని.. పేదల కోసం కేటాయించిన నిధులు దుర్వినియోగం అయ్యాయనే ఆరోపణలు వస్తున్నాయి. జరిగిన ప్రతి అక్రమంపై విచారణ జరిపి స్వాహా చేసిన కోట్ల రూపాయలను తిరిగి రికవరీ చేయాలని మంత్రి ఆదేశించారు.మెప్మా మహిళా సంఘాలు, హౌసింగ్ నిర్మాణాలకు సంబంధించిన నిధుల వినియోగంపై వచ్చిన ఫిర్యాదులను ప్రస్తావిస్తూ, ప్రజాధనం దుర్వినియోగం చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమన్నారు. బాధ్యులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగు దినపత్రిక
ఆదివారం 14-6-2026


# సర్ లో గుడివాడను మొదటి స్థానంలో నిలపాలి

## -గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## -సర్ ప్రక్రియపై క్లస్టర్ ఇంచార్జ్‌లతో సమావేశమైన ఎమ్మెల్యే



గుడివాడ, (ప్రజా సీమ) జూన్ 13: సర్ ప్రక్రియపై టీడీపీ యంత్రాంగమంతా పూర్తి ఫోకస్ పెట్టి పనిచేయాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.వెరిఫై ప్రక్రియలో గుడివాడ మొదటి స్థానంలో ఉండేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సోమవారం నుంచి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ ప్రారంభం కానున్న నేపథ్యంలో టీడీపీ మండల అధ్యక్షులు, గుడివాడ నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్‌లతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ఉదయం ప్రజా వేదిక కార్యాలయంలో సమావేశమయ్యారు. సమావేశంలో సర్ ప్రక్రియ, ఎన్నికల సంఘం నిబంధనలు, ఓటర్ల మ్యాపింగ్, ఐడెంటిఫికేషన్, నూతన ఓటర్ల నమోదు తదితర అంశాలపై ఎమ్మెల్యే రాము దిశానిర్దేశం చేశారు. క్లస్టర్ ఇంచార్జ్‌లు లేవనెత్తిన పలు సందేహాలను నిపుణులతో స్పీకర్ ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే నివృత్తి చేశారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ ఏజెంట్లకు ఎదురవుతున్న సమస్యలను ఇంచార్జ్‌లు ప్రస్తావించగా, వాటిపై పరిష్కార మార్గాలు సూచించారు. ఈ ప్రక్రియకు సహకారంగా ప్రజావేదిక కార్యాలయంలో పది మందితో ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు.అనంతరం క్లస్టర్ ఇంచార్జ్‌లకు పలు సూచనలు చేస్తూ ఎమ్మెల్యే రాము మాట్లాడారు...గ్రామాల్లో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ అధిక శాతంలో పూర్తయినా, పట్టణ ప్రాంతంలో ముందుకు సాగడంలో అవాంతరాలు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. గుడివాడ పట్టణంలో గుర్తించని ఓటర్లు 30 శాతం ఉన్నారని సమావేశంలో వెల్లడించారు. ఉద్యోగరీత్యా వేరే ఊర్లలో ఉన్నవారిని గుర్తించాలని, నూతన ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.టౌన్‌లో అప్రమత్తంగా ఉండాలని, అందరూ బాధ్యతతో పనిచేస్తూ ఐడెంటిఫై కాని ఓటర్లను గుర్తించాలన్నారు.సర్ సోమవారం నుంచి ప్రారంభం కానున్న దృష్ట్యా బీఎల్ఓలతో టీడీపీ బూత్ లెవెల్ ఏజెంట్లను సమన్వయపరుస్తూ క్లస్టర్ ఇంచార్జ్‌లు పనిచేయాలన్నారు. స్థానిక ఓటర్ల వివరాలపై బూత్ లెవెల్ ఏజెంట్లకు పూర్తి అవగాహన ఉన్నందున వెరిఫికేషన్‌లో బీఎల్ఓలకు సహకరించాలని కోరారు. 90 శాతం పైగా ఓటర్ల మ్యాపింగ్ పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేయాలని, వెరిఫై ప్రక్రియలో గుడివాడ మొదటి స్థానంలో ఉండేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. జులై 14లోపు వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా కృషి చేయాలని తెలిపారు.ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ముందుకు వెళ్లాలని, ఈ ప్రక్రియపై పూర్తిస్థాయి ఫోకస్ పెట్టాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదుపై కూడా అవగాహన కల్పించాలన్నారు. యువ ఓటర్లు టీడీపీపై సానుకూలంగా ఉన్నారని,18 ఏళ్లు నిండిన వారిని ఓటర్ల జాబితాలో నమోదు చేయించాలన్నారు. ఓటర్ల మ్యాపింగ్ విజయవంతంగా సాగేందుకు టీడీపీ తరపున ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే మండలాల వారీగా యూనిట్ స్థాయిలో సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండింటిలోనూ ప్రతి ఓటరు నమోదు చేసుకోవచ్చని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. సమావేశంలో గుడివాడ, రూరల్ ,గుడ్లవల్లేరు, నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబయ్య, వాసే మురళి,పోలవరపు వెంకట్రావు,దానేటి సన్యాసి రావు, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ లు ఉబ్బల వెంకటేశ్వరరావు ,వల్లభనేని సుబ్బారావు అడుసుమిల్లి శ్రీనివాస్,కొడాలి రామరాజు,సయ్యద్ జబీన్,మాదల సురేష్, నేరుసు కాశి ,మధుసూదన్ రావు, బొంబాయి శ్రీను,పంచుమర్తి శ్రీనివాస్,మురళి క్రాంతి,ప్రదీప్,బద్రి ,వంశీ ,రాము ,జానీ , గుడివాడ తెలుగు యువత అధ్యక్షుడు లోయ విజయ్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధి, గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం కృషి అభినందనీయం





(ప్రజా సీమ) మచిలీపట్నం: జూన్ 13 : జిల్లా అభివృద్ధి, గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ముందుకు రావడం అభినందనీయమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పేర్కొన్నారు.రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్ ను ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధులు జయున్, యాదవ్ శనివారం మధ్యాహ్నం మచిలీపట్నం నగరంలోని రహదారులు భవనాల శాఖ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లాలోని తీర ప్రాంత గ్రామాల్లో తాగునీటి సౌకర్యాల కల్పన, మహిళా సాధికారత, బీచ్ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించడం, యువతకు ఉపాధి కల్పన శిక్షణలు, సివిల్ సర్వీసెస్ ఆశావహులకు ఉచిత శిక్షణ వంటి అంశాలపై మంత్రి, జిల్లా కలెక్టర్‌తో సంస్థ ప్రతినిధులు విస్తృతంగా చర్చించారు.తీర ప్రాంత గ్రామాల్లో స్వచ్ఛమైన తాగునీటిని అందించే దిశగా పైలెట్ ప్రాజెక్టుగా మచిలీపట్నం మండలంలోని పెదపట్నం, పల్లెతుమ్మలపాలెం గ్రామాలను ఎంపిక చేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఆయా గ్రామాల్లో చెరువు నీటిని శుద్ధి చేసే ప్రత్యేక ప్యూరిఫికేషన్ యూనిట్లను ఏర్పాటు చేసి, శుద్ధి చేసిన నీటిని పైప్‌లైన్ల ద్వారా ప్రతి ఇంటికి నేరుగా సరఫరా చేసే విధంగా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. పైలెట్ ప్రాజెక్టు అమలు ద్వారా లభించే అనుభవాల ఆధారంగా తీర ప్రాంతంలోని ఇతర గ్రామాలకు కూడా ఈ కార్యక్రమాన్ని విస్తరించనున్నట్లు తెలిపారు.ఈ ప్రతిపాదనపై మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం తరపున అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ముందుకు వచ్చిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధులను వారు ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ మహిళలకు మిషన్ కుట్టు, అల్లికలు, ఎండు చేపలు రొయ్యల వ్యాపార నిర్వహణపై శిక్షణ అందించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. అలాగే ప్రతి ఏడాది 20 మంది సివిల్ సర్వీసెస్ ఆశావహులకు ఉచిత శిక్షణ అందించి యువతకు ప్రోత్సాహం కల్పించనున్నట్లు వెల్లడించారు.అంతకుముందు సంస్థ ప్రతినిధులు మచిలీపట్నం మండలంలోని పెదపట్నం గ్రామాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి తుపాను షెల్టర్ వద్ద ఓవర్ హెడ్ ట్యాంకు, గ్రామంలో నీటి సరఫరా స్థితిగతులను తెలుసుకున్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం డిఈ సుధాకర్, ఏఈ సుగుణ, డి ఆర్ డి ఎ విభాగం అధికారులు ఈ చర్చలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం -ఎమ్మెల్యే బోడె ప్రసాద్


## - రాష్ట్ర 6వ ర్యాంకర్ నాగ స్వర్ణ శ్రేష్టకు ఘన సన్మానం





పెనమలూరు, (ప్రజా సీమ)జూన్ 13: ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా పెనమలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక ప్రజల నుంచి వినతులను పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడె ప్రసాద్ స్వీకరించారు. ఈ విషయాన్ని నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రావెళ్ల వరుణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక, అభివృద్ధి సంబంధిత సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు సమర్పించిన ప్రతి వినతిని శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సమస్యల స్వరూపాన్ని తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి శుక్రవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువై వారి సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం 2026 ఎస్సెస్సీ పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని పుట్టంరాజు నాగ స్వర్ణ శ్రేష్టను ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఘనంగా సన్మానించారు. ఆమె 593/600 మార్కులు సాధించి పాఠశాలలో స్కూల్ ఫస్ట్‌గా నిలవడంతో పాటు రాష్ట్రస్థాయిలో ఆరో ర్యాంకు సాధించడం విశేషం.యూనిట్ ఇన్‌చార్జి పుట్టంరాజు రమేష్ కుమార్తె అయిన నాగ స్వర్ణ శ్రేష్టను శాలువా కప్పి జ్ఞాపిక అందజేసి ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివిఉన్నత ఫలితాలు సాధించడం గర్వకారణమని, నాగ స్వర్ణ శ్రేష్ట విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి కుటుంబానికి, పాఠశాలకు, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈవిజయంతో పుట్టంరాజు కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థినికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు అనుమోలు ప్రభాకరరావు, కోయ ఆనందప్రసాద్, వెలగపూడి శంకర్‌బాబు, సంగెపు రంగారావు, కుర్ర నరేంద్ర, సొంటి శివరాం ప్రసాద్, తుమ్మల రామ్‌కుమార్, దోనేపూడి రవికిరణ్, ఏ.కుల విజయేంద్ర, తుమ్మలపల్లి హరికృష్ణ, జంపని వెంకటేశ్వరరావు, కొండ ప్రవీణ్‌కుమార్, మారుపూడి ధన కోటేశ్వరరావు, అన్నే ధనయ్య, దేవినేని రాజా, పీత గోపీచంద్, అనంతనేని ఆజాద్, కిలారు వెంకట సుబ్బారావు, తోటకూర ఉదయ్ భాస్కర్, మంచినీటి పరమేష్, అంగిరేకుల మురళి, బొంగరాల అబ్రహం, యార్లగడ్డ మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్‌కు మరమ్మతులు



(ప్రజా సీమ) జూన్ 13,గుడ్లవల్లేరు: మండలంలోని కౌతవరం విద్యుత్ సబ్ స్టేషన్‌కు మరమ్మతులను శనివారం నిర్వహించారు. దీనితో దాదాపుగా అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 1.30గంటల వరకు ప్రకటిత విద్యుత్ కోత ఏర్పడింది. ఈ ప్రకటిత విద్యుత్ అంతరాయానికి గహ, వాణిజ్య, ఆక్వా, వినియోగదారులు సహకరించారు.

# జిల్లా అభివృద్ధి, గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం కృషి అభినందనీయం



(ప్రజా సీమ)మచిలీపట్నం: జూన్ 13 : జిల్లా అభివృద్ధి, గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ముందుకు రావడం అభినందనీయమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పేర్కొన్నారు.రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్ ను ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధులు జయున్, యాదవ్ శనివారం మధ్యాహ్నం మచిలీపట్నం నగరంలోని రహదారులు భవనాల శాఖ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లాలోని తీర ప్రాంత గ్రామాల్లో తాగునీటి సౌకర్యాల కల్పన, మహిళా సాధికారత, బీచ్ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించడం, యువతకు ఉపాధి కల్పన శిక్షణలు, సివిల్ సర్వీసెస్ ఆశావహులకు ఉచిత శిక్షణ వంటి అంశాలపై మంత్రి, జిల్లా కలెక్టర్‌తో సంస్థ ప్రతినిధులు విస్తృతంగా చర్చించారు.తీర ప్రాంత గ్రామాల్లో స్వచ్ఛమైన తాగునీటిని అందించే దిశగా పైలెట్ ప్రాజెక్టుగా మచిలీపట్నం మండలంలోని పెదపట్నం, పల్లెతుమ్మలపాలెం గ్రామాలను ఎంపిక చేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఆయా గ్రామాల్లో చెరువు నీటిని శుద్ధి చేసే ప్రత్యేక ప్యూరిఫికేషన్ యూనిట్లను ఏర్పాటు చేసి, శుద్ధి చేసిన నీటిని పైప్‌లైన్ల ద్వారా ప్రతి ఇంటికి నేరుగా సరఫరా చేసే విధంగా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. పైలెట్ ప్రాజెక్టు అమలు ద్వారా లభించే అనుభవాల ఆధారంగా తీర ప్రాంతంలోని ఇతర గ్రామాలకు కూడా ఈ కార్యక్రమాన్ని విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ ప్రతిపాదనపై మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం తరపున అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ముందుకు వచ్చిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధులను వారు ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ మహిళలకు మిషన్ కుట్టు, అల్లికలు, ఎండు చేపలు రొయ్యల వ్యాపార నిర్వహణపై శిక్షణ అందించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. అలాగే ప్రతి ఏడాది 20 మంది సివిల్ సర్వీసెస్ ఆశావహులకు ఉచిత శిక్షణ అందించి యువతకు ప్రోత్సాహం కల్పించనున్నట్లు వెల్లడించారు.అంతకుముందు సంస్థ ప్రతినిధులు మచిలీపట్నం మండలంలోని పెదపట్నం గ్రామాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి తుపాను షెల్టర్ వద్ద ఓవర్ హెడ్ ట్యాంకు, గ్రామంలో నీటి సరఫరా స్థితిగతులను తెలుసుకున్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం డిఈ సుధాకర్, ఏఈ సుగుణ, డి ఆర్ డి ఎ విభాగం అధికారులు ఈ చర్చలో పాల్గొన్నారు.

# ఆరోగ్యం

## జిమ్ వద్దు, కఠిన ఆహారం వద్దు..డుబ్రో డైట్‌తో కొద్ది రోజుల్లోనే బరువు తగ్గండి!



ప్రస్తుతం చాలామందిని వేధిస్తున్న పెద్ద సమస్య అధిక బరువు. దీంతో బరువు తగ్గేందుకు చాలామంది రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. ఫుడ్ తినడం తగ్గించడం, జిమ్ లో గంటల సేపు గడపడం, వాకింగ్ ఇలాంటి అనేక రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే ఎన్ని ప్రయత్నాలు చేసినా కొందరికి బరువు తగ్గడం కలగానే మిగిలిపోతుంది. అయితే మీకు కూడా ఇలాంటి అనుభవమే ఎదురవుతుందా? జిమ్‌లో గంటల తరబడి కష్టపడినా, యోగా చేసినా, ప్రత్యేకమైన ఆహారాలు తీసుకున్నా ఆశించిన ఫలితం కనిపించలేదా? అయితే డుబ్రో డైట్ ఫాలో అవ్వండి. కొద్ది రోజుల్లోనే బరువు తగ్గిపోవడం గ్యారెంటీ.

డుబ్రో డైట్ అంటే ఏంటీ

అమెరికన్ నటి హీథర్ డుబ్రో, ఆమె భర్త ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ టెర్రీ డుబ్రో 'డుబ్రో డైట్'అనే ప్రత్యేకమైన ఆహారాన్ని తీసుకొచ్చారు. ఈ డైట్ తో బరువు తగ్గొచ్చని వాళ్లు చెబున్నారు. ఈ డైట్ ముఖ్య సూత్రం ఇంటర్మిటెంట్ పాస్టింగ్ అంటే ఒక నిర్దిష్ట టైం దాకా ఫుడ్ తినకుండా ఉండాలి. వారు చెప్పేదాని ప్రకారం ఈ డైట్ కేవలం బరువు తగ్గించడమే కాకుండా చర్మానికి సహజమైన మెరుపును అందిస్తుంది.

డుబ్రో డైట్ మూడు విభిన్న దశల్లో ఫస్ట్ స్టేజ్ - జంప్ స్టార్ట్ బరువు తగ్గించే ప్రయాణానికి ఇది తొలి అడుగు. ఈ దశలో ఆహార నియమాలు చాలా కఠినంగా ఉంటాయి. మీరు రోజుకు కేవలం రెండుసార్లు మాత్రమే భోజనం చేయాలి. మొదటిది 16 గంటల ఉపవాసం తర్వాత.. రెండవది మొదటి భోజనం తర్వాత 8 గంటలకు. ఈ సమయంలో మీ శరీరం ఎనర్జీ కోసం నిల్వ ఉంచిన కొవ్వును వినియోగించడం ప్రారంభిస్తుంది..తద్వారా మీరు చాలా త్వరగా బరువు తగ్గుతారు. అయితే ఈ దశలో చాలా మందికి తీవ్రమైన ఆకలి, నీరసం, చిరాకు వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. కాబట్టి మీ శరీరాన్ని దీనికి మానసికంగా సిద్ధం చేసుకోవడం ముఖ్యం.

## తమిళనాడు స్పెషల్ దిండిగల్ చికెన్ బిర్యానీ

మనదేశంలో ముఖ్యంగా సౌతిండియాలో బిర్యానీకి ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఒక్కో ప్రాంతానిది ఒక్కో ప్రత్యేక రుచి, తయారీ విధానం. అలాగే తమిళనాడు రాష్ట్రంలోని దిండిగల్ పట్టణానికి చెందిన బిర్యానీ తన ప్రత్యేకమైన రుచితో చాలా ఫేమస్ అయ్యింది. దీనిని దిండిగల్ తలప్పకట్టి బిర్యానీ అని కూడా అంటారు. ఈ బిర్యానీ ఇతర బిర్యానీల కంటే భిన్నంగా ఉండటానికి కొన్ని ప్రత్యేక కారణాలు ఉన్నాయి. ఈ బిర్యానీ తయారీలో ప్రధానంగా ఉపయోగించేది సీరగా సంబా అనే చిన్న గింజలు కలిగిన సుగంధ భరితమైన బియ్యం రకం. ఈ బియ్యం దిండిగల్ ప్రాంతానికి ప్రత్యేకమైనది,దీని వలన బిర్యానీకి ఒక ప్రత్యేకమైన రుచి, ఆకృతి వస్తుంది. ఇతర దక్షిణ భారతీయ బిర్యానీల మాదిరి కాకుండా దిండిగల్ బిర్యానీలో కారం తక్కువగా ఉంటుంది. ఈ బిర్యానీని సాధారణంగా కుక్కర్ లో లేదా మట్టి కుండలో దమ్ పద్ధతిలో తయారుచేస్తారు. ఇది సుగంధ ద్రవ్యాలు, మాంసం రుచి బియ్యంలోకి పూర్తిగా ఇంకిపోయేలా చేస్తుంది. దిండిగల్ చికెన్ బిర్యానీని మీ ఇంట్లోనే తయారుచేసుకోడానికి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

కావలసిన పదార్థాలు -చికెన్ - 500 గ్రాములు -సీరగా సంబా బియ్యం - 2 కప్పులు -చిన్న ఉల్లిపాయలు - 200 గ్రాములు - టొమాటోలు - 2 -పచ్చిమిర్చి - 3-4 -అల్లం వెల్లుల్లి పేస్ట్ - 2 టేబుల్ స్పూన్లు -పెరుగు - 1/2 కప్పు -నిమ్మరసం - 1 టేబుల్ స్పూన్ -కొత్తిమీర - 1/4 కప్పు -పుదీనా - 1/4 కప్పు -నూనె లేదా నెయ్యి - 4 టేబుల్ స్పూన్లు -ఉప్పు - రుచికి సరిపడా -నీరు - 4 కప్పులు -ధనియాలు - 2 టేబుల్ స్పూన్లు -జీలకర్ర - 1 టీ స్పూన్ -సోంపు - 1 టీ స్పూన్ -లవంగాలు - 4-5 -యాలకులు - 3-4 -దాల్చిన చెక్క - 1 చిన్న ముక్క -నల్ల మిరియాలు - 1/2 టీ స్పూన్ -కల్పాసి (రాతి పువ్వు) - 1 చిన్న ముక్క



తయారీ విధానం -ముందుగా సీరగా సంబా బియ్యంను శుభ్రంగా కడిగి కనీసం 30 నిమిషాలు నానబెట్టాలి. -తర్వాత స్టవ్ మీద ఒక పాన్ పెట్టి అందులో ధనియాలు, జీలకర్ర, సోంపు, లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క, నల్ల మిరియాలు, కల్పాసి వేసి దోరగా వేయించుకోవాలి. చల్లారిన తర్వాత మెత్తని పొడిగా చేసుకోవాలి. -ఒక గిన్నెలో చికెన్ ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్ట్, పెరుగు, నిమ్మరసం, తయారుచేసిన మసాలా పొడిలో సగం, కొద్దిగా ఉప్పు వేసి బాగా కలిపి కనీసం ఒక గంటసేపు నానబెట్టాలి. -తర్వాత ఒక మందపాటి అడుగు కలిగిన కుక్కర్ లేదా పాత్రలో నూనె లేదా నెయ్యి వేడి చేయాలి. అందులో సన్నగా తరిగిన చిన్న ఉల్లిపాయలు వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. తర్వాత పచ్చిమిర్చి వేసి కొద్దిగా వేయించాలి. ఆ తర్వాత సన్నగా తరిగిన టొమాటోలు వేసి మెత్తగా ఉడికించాక నానబెట్టిన చికెన్ ముక్కలు వేసి బాగా కలిపి 5-7 నిమిషాలు ఉడికించాలి. -ఇప్పుడు ఇందులో మిగిలిన మసాలా పొడి,కొత్తిమీర తరుగు,




పుదీనా తరుగు, నానబెట్టిన బియ్యం నుండి నీరు వడగట్టి చికెన్ మిశ్రమంలో వేసి కలపాలి. రుచికి సరిపడా ఉప్పు,నాలుగు కప్పుల నీరు పోసి ఒకసారి బాగా కలపాలి. -కుక్కర్ అయితే మూత పెట్టి 2-3 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. పాత్ర అయితే మూత పెట్టి నీరు పూర్తిగా ఇంకిపోయే వరకు, బియ్యం మెత్తగా ఉడికే వరకు తక్కువ మంటపై ఉడికించాలి. -ఉడికిన తర్వాత వెంటనే మూత తీయకుండా 5-10 నిమిషాలు అలానే ఉంచాలి. -చివరగా కొత్తిమీరతో గార్నిష్ చేసి రైతాతో లేదా ఉల్లిపాయలతో సర్వ్ చేసుకోవమే. అంతే దిండిగల్ బిర్యానీ రెడీ.

## సమ్మర్ స్పెషల్ లడ్డు..



సమ్మర్ లో శరీరానికి చల్లదానాన్ని ఇచ్చే పదార్థాలు తినాలని డాక్టర్లు,నిపుణులు సూచిస్తుంటారు. ఈ క్రమంలో పుచ్చకాయలు, కొబ్బరినీళ్లు సహా శరీర వేడిని తగ్గించి ఒంటికి చలువచేసే అనేక రకాల ఆహారాలను తీసుకుంటుంటారు. అయితే సమ్మర్ లో ఇంట్లోనే ఈజీగా తయారుచేసుకునే ఓ లడ్డూ తింటే శరీర వేడి మొత్తం దిగిపోయి ఒంటికి చలువ చేస్తుంది. పిల్లలకు కూడా ఇది నచ్చుతుంది. బార్లీ,అవిసె గింజలతో ఈ లడ్డూ తయారుచేస్తారు. సమ్మర్ స్పెషల్ లడ్డూని ఇంట్లో తయారుచేసుకోడానికి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

సమ్మర్ స్పెషల్ బార్లీ లడ్డూ తయారీకి కావాల్సిన పదార్థాలు -బార్లీ గింజలు -అవిసె గింజలు -నెయ్యి -బాదంపప్పు -జీడిపప్పు -పల్లీలు -ఏలకులు -బెల్లం

సమ్మర్ స్పెషల్ బార్లీ లడ్డూ తయారీ విధానం -ముందుగా స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 1 కప్పు బార్లీ గింజలు వేసి తక్కువ మంట మీద కలుపుతూ వేయించుకోవాలి. బ్రౌన్ కలర్ లోకి మారిన తర్వాత వాటిని పక్కనపెట్టి పూర్తిగా చల్లారనివ్వాలి. -తర్వాత స్టవ్ మీద పాన్ లో 1కప్పు పల్లీలు వేసి వేయించి వీటిని కూడా పక్కనపెట్టుకోండి. -తర్వాత స్టవ్ మీద పాన్ లో పావు కప్పు అవిసె గింజలు వేసి 2 నిమిషాలు వేయించుకోవాలి. వీటిని వేయించిన పల్లీలలో వేసి పూర్తిగా చల్లారనివ్వాలి. -ఇప్పుడు స్టవ్ మీద పాన్ లో 1 టేబుల్ స్పూన్ నెయ్యి వేడి చేసి ఇందులో 15-20 బాదంపప్పులను ముక్కలుగా కట్ చేసి వేసి వేయించుకోవాలి. బాదంపప్పు ముక్కలు సగం వరకు వేగాక ఇందులో 20 జీడిపప్పు ముక్కలు కూడా వేసి బాగా ఎర్రగా వేయించుకొని వీటిని ఓ గిన్నెలోకి తీసుకొని పక్కనపెట్టుకోండి.

-వేయించిన బార్లీ గింజలు పూర్తిగా చల్లారిన తర్వాత వాటిని మిక్సీ గిన్నెలో వేసి ఇందులోనే 4 ఏలకులు వేసి మధ్య మధ్యలో ఆపుకుంటూ వీలైనంత మెత్తగా గ్రైండ్ చేశాక ఇందులోనే వేయించిన పల్లీలు,అవిసె గింజలు కూడా వేసి మళ్లీ గ్రైండ్ చేసుకోవాలి. ఈ పొడిని ఓ గిన్నెలో లేదా పాన్ లో వేసి ఇందులోనే ముప్పావు కప్పు బెల్లం తరుము వేసి బాగా కలిపి ఈ పొడిని మళ్లీ గ్రైండ్ చేసుకోవాలి. -గ్రైండ్ చేసిన పొడిని ఓ గిన్నెలో వేసి ఇందులోనే వేయించిన జీడిపప్పు,బాదం ముక్కలు వేసి బాగా కలిసేలా కలుపుకోవాలి. తర్వాత పిండిలో కొంచెం కొంచెంగా నెయ్యి వేసుకుంటూ లడ్డూలా మీకు నచ్చిన సైజులో చేసుకోండి. అంతే సమ్మర్ స్పెషల్ బార్లీ లడ్డు రెడీ.

## గుజరాతీ స్పెషల్ దహీ కిచిడి..



గుజరాతీలు తరచుగా ఇంట్లో దహీ కిచిడీ చేసుకుంటుంటారు. ఇది చాలా రుచికరంగా ఉంటుంది. సులభంగా జీర్ణమయ్యే మరియు పోషకాలు సమృద్ధిగా ఉండే వంటకం. ఒక్కసారి టేస్ట్ చేస్తే మళ్లీ మళ్లీ అదేచేసుకొని తింటుంటారు. ఎన్ని నెలలు అయినా ఇదే మళ్లీ మళ్లీ చేసుకొని రోజూ తింటుంటారు. అయితే దీనిని తయారుచేయడం కూడా చాలా సింపుల్. బ్యాచిలర్స్ కూడా చాలా ఈజీగా దీనిని తయారుచేసుకోవచ్చు. ప్రత్యేకించి జ్వరం వచ్చినప్పుడు, కడుపు సరిగా లేనప్పుడు లేదా తేలికపాటి ఆహారం తీసుకోవాలనిపించినప్పుడు ఇది బెస్ట్ ఆప్షన్. గుజరాత్ స్పెషల్ దహీ కిచిడిని మీ ఇంట్లోనే ఈజీగా తయారుచేసుకోడానికి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి. దహీ కిచిడి తయారీ విధానం -బియ్యం -పెసరపప్పు -ఉప్పు -పెరుగు -పచ్చిమిర్చి -టమాటో -ఉల్లిపాయ -పసుపు -మిరియాలు -జీలకర్ర -కరివేపాకు -ఇంగువ -కొత్తిమీర -నెయ్యి -నిమ్మరసం -జీలకర్ర పొడి

దహీ కిచిడి తయారీ విధానం -ముందుగా 1 కప్పు బియ్యాన్ని గంట సేపు నానబెట్టాలి. 1 టేబుల్ స్పూన్ల పెసరపప్పుని 1 గంట సేపు నానబెట్టాలి. -తర్వాత స్టవ్ మీద కుక్కర్ పెట్టి అందులో నానబెట్టిన బియ్యం,నానబెట్టిన పెసర పప్పు,3 కప్పుల నీళ్లు, పావు టీస్పూన్ పసుపు, రుచికి సరిపడా ఉప్పు వేసి కుక్కర్ మూత పెట్టేసి 4-5 విజిల్స్ వచ్చేదాకా ఉడకనివ్వాలి. -తర్వాత స్టీమ్ అంతా పోయాక మూత తీసి ఉడికిన అన్నాన్ని మాష్ చేసి పక్కనపెట్టుకోండి. -ఇప్పుడు మరో గిన్నెలో ముప్పావుకప్పు పుల్లని పెరుగు, 3 పచ్చిమిర్చి పేస్ట్ వేసి బాగా కలపండి. -చిలికిన పెరుగులో ముప్పావు కప్పు నీళ్లు పోసి బాగా కలపండి. తర్వాత ఇందులో పూర్తిగా చల్లారిన కిచిడి వేసి బాగా కలుపుకొని పక్కనపెట్టుకోండి.

-తర్వాత తాళింపు కోసం స్టవ్ మీద బాండీ లేదా గిన్నె పెట్టి అందులో అర టేబుల్ స్పూన్ నెయ్యి వేడి చేసి అందులో అర టీస్పూన్ మిరియాలు వేసి అవి చిట్లినాక అరటీస్పూన్ జీలకర్ర వేసి చిట్టనిచ్చాక,కరివేపాకు,చిటికెడు ఇంగువ, ఒకటిన్న టేబుల్ స్పూన్ అల్లం తరుగు వేసి వేయించాలి. -వేగిన తాళింపును కిచిడీలో వేసి కలిపేయండి. అంతే గుజరాతీ స్పెషల్ దహీ కిచిడి రెడీ. దీనిమీద కొంచెం కొత్తిమీర తరుగు వేసి కలిపి పక్కనపెట్టుకోండి. -తర్వాత ఓ గిన్నెలో ఒక కప్పు సన్నని టమాటో తరుగు, అదే కప్పుతో సప్నని ఉల్లిపాయ తరుగు, కొద్దిగా నిమ్మరసం, పావు టీస్పూన్ జీలకర్ర పొడి వేసి, కొద్దిగా ఉప్పు, కొంచెం చక్కెర, కొంచెం కొత్తిమీర తరుగు వేసి కలుపుకోండి. దీనిని కిచిడితో కలిపి తింటుంటే ఆ మజానే వేరు.

# సినిమా న్యూస్





## సమంతకు బిగ్ ప్లస్ పాయింట్.. ఎలా యూజ్ చేసుకుంటుందో?

స్టార్ హీరోయిన్ సమంత లీడ్ రోల్ లో నటిస్తున్న మా ఇంటి బంగారం మూవీ మరికొద్ది రోజుల్లో థియేటర్స్ లో రిలీజ్ కానున్న విషయం తెలిసిందే. నందినీ రెడ్డి దర్శకత్వం వహించిన ఆ చిత్రంపై ఇప్పటికే మంచి అంచనాలు ఉన్నాయి. అయితే ఇప్పుడు ఆ సినిమాకు మరో ఎక్స్ ట్రా ప్లస్ యాడ్ అయినట్లు సోషల్ మీడియాలో జోరుగా చర్చ జరుగుతోంది.మొదట ఆ సినిమా రిలీజ్ టైమ్ లో కొన్ని మూవీలు పోటీకి వస్తాయని భావించారు. ముఖ్యంగా లెనిన్ సినిమా కూడా అదే సమయంలో బరిలో ఉంటుందని అనౌన్స్మెంట్ వచ్చింది. కానీ తాజా సమాచారం ప్రకారం ఆ చిత్రం వాయిదా పడే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్యాచ్ వర్క్ పూర్తి కాకపోవడం, థియేట్రికల్ బిజినెస్ కు సంబంధించిన చర్చలు ఇంకా ముగియకపోవడమే ఇందుకు కారణమని వినిపిస్తోంది. జూలైలో లెనిన్ విడుదలయ్యే అవకాశం ఉందని టాక్. దీంతో మా ఇంటి బంగారం మూవీకి బాక్సాఫీస్ వద్ద పెద్దగా పోటీ ఉండదని తెలుస్తోంది. అఖిల్ సినిమా కూడా జూన్ 26న విడుదల కాకపోతే, సమంత సినిమాకు దాదాపు రెండు వారాల పాటు ఫ్రీగా ప్రేక్షకులను ఆకర్షించే అవకాశం దక్కనుంది. తొలి వారంలో మంచి టాక్ తెచ్చుకుంటే, రెండో వారంలో కూడా వసూళ్ళ పరంగా ఆ చిత్రం స్ట్రాంగ్ దూసుకుపోయే ఛాన్స్ ఉందని చెప్పాలి. అయితే సినిమాపై ఆసక్తి మరింత పెంచుతున్న అంశం సమంత పాత్ర. దర్శకురాలు నందినీ రెడ్డి చెప్పిన వివరాల ప్రకారం, సాధారణ కుటుంబ కోడలిగా కనిపించే మహిళ వెనుక ఊహించని పవర్ ఫుల్ ఫ్లాష్ బ్యాక్ దాగి ఉంటుంది. హాలీవుడ్ యాక్షన్ చిత్రం కిల్ బిల్ తరహా యాక్షన్ ఎలిమెంట్స్ ను, తెలుగు ఫ్యామిలీ ఎమోషన్స్ ను మిక్స్ చేస్తూ ఆ పాత్రను రూపొందించినట్లు ఆమె వెల్లడించారు. ఇక గతంలో సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన బాషా సినిమాలో కనిపించిన రెండు విభిన్న షేడ్స్ లా, సినిమాలో కూడా సమంత పాత్రకు ప్రత్యేకమైన మార్పులు ఉంటాయని చెప్పడం అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. అయితే ఆ కంపేరిజన్ కంటే, కథలోని ఎమోషన్స్ తోపాటు యాక్షన్ ఎపిసోడ్స్ ప్రేక్షకులను ఎంతవరకు మెప్పిస్తాయన్నదే కీలకం కానుంది. అయితే మా ఇంటి బంగారం సామ్ కెరీర్ కు ఎంతో ముఖ్యమని చెప్పాలి. ముఖ్యంగా స్టార్ హీరో బేస్ లేకుండా పూర్తిగా సమంత ఇమేజ్ పైనే సినిమా బిజినెస్ జరగడం విశేషం. లేడీ ఓరియెంటెడ్ స్టోరీతో తెరకెక్కుతున్న ఆ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి బజ్ కనిపిస్తోంది. ట్రాలాలా పిక్చర్స్ బ్యానర్ పై సమంత నిర్మిస్తున్న ఆ చిత్రానికి కథను ఆమె భర్త రాజ్ నిడిమోరు అందించారు. సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ స్వరాలు సమకూరుస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై హైప్ పెంచింది. ఏదేమైనా స్ట్రాంగ్ రోల్, యాక్షన్- ఎమోషన్ మిక్స్ చేసిన కథ, సమంత క్రేజ్ తో పాటు ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద తగ్గిన పోటీ కూడా మా ఇంటి బంగారం మూవీకి పెద్ద ప్లస్ గా మారింది. ఆ ఛాన్స్ ను సమంత ఎంతవరకు యూజ్ చేసుకుంటుందో, జూన్ 19న ప్రేక్షకుల జడ్జిమెంట్ ఎలా ఉంటుందో అంతా వేచి చూడాలి.

## మరో 'మహానటి' అంటే సాధ్యమేనా..?



బాల నటిగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన కీర్తి సురేష్ మలయాళం మూవీ గీతాంజలితో 2013లో హీరోయిన్గా పరిచయం అయ్యింది. మలయాళంలో హీరోయిన్గా పరిచయం అయినప్పటికీ ఈ అమ్మడు ఎక్కువగా తమిళ, తెలుగు సినిమాలు చేస్తూ వస్తోంది. హీరోయిన్గా 2013లో కెరీర్ను మొదలు పెట్టిన కీర్తి సురేష్కి 2018లో వచ్చిన 'మహానటి' సినిమా జాతీయ స్థాయి గుర్తింపు, గౌరవం తెచ్చి పెట్టింది. గుర్తింపు మాత్రమే కాకుండా అవార్డ్లు, రివార్డ్లు సైతం ఆ సినిమా తెచ్చి పెట్టింది. మహానటి సావిత్రి జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన మహానటి సినిమాలో కీర్తి సురేష్ నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. పాన్ ఇండియా రేంజ్ హీరోయిన్ అంటూ గుర్తింపు లభించింది. కానీ మహానటి సినిమా తర్వాత ఆ స్థాయి పాత్రలను కీర్తి సురేష్ దక్కించుకోలేక పోయింది. కమర్షియల్ హీరోయిన్గా పరిమితం కావాల్సి వచ్చింది. ఒకటి రెండు లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేసినా అవి పెద్దగా ఫలితం ఇవ్వలేదు. మహానటి సినిమా తర్వాత కీర్తి సురేష్ కి ఎక్కువగా లేడీ ఓరియంటెడ్ సినిమా ఆఫర్లు తలుపు తట్టాయి. ఆ జోష్లోనే పెంగ్విన్, మిస్ ఇండియా మరికొన్ని లేడీ ఓరియంటెడ్ సినిమాలను చేసిన కీర్తి సురేష్కి నిరాశే మిగిలింది. మధ్యలో కొన్ని కమర్షియల్ సినిమాలతో సక్సెస్ దక్కినా మహానటి స్థాయిలో హిట్ పడలేదు. ఆ విషయాన్ని స్వయంగా కీర్తి సురేష్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. మహానటి సినిమా తర్వాత తనకు ఇంటర్నేషనల్ లెవల్ లో గుర్తింపు దక్కిందని కీర్తి సురేష్ పేర్కొంది. అయితే అలాంటి పవర్ ఫుల్ పాత్రల కోసం ఎదురు చూస్తున్నాను, మళ్లీ అలాంటి పాత్రలో, అలాంటి సినిమాను చేయాలని కోరుకుంటున్నాను. కానీ ఇప్పటి వరకు ఏ ఒక్క స్క్రిప్ట్ అలాంటిది రాలేదని, అంతటి స్ట్రాంగ్ పాత్రతో ఏ దర్శకుడు సంప్రదించలేదు అంటూ చెప్పుకొచ్చింది. మహానటి స్థాయి పవర్ ఫుల్ పాత్రల కోసం తాను వెయిట్ చేస్తున్నట్లుగా తెలియజేసింది.కీర్తి సురేష్ పెళ్లి చేసుకున్న తర్వాత కూడా వరుస సినిమాలు చేయాలని ఆశ పడుతుంది. అయితే ఇంతకు ముందుతో పోల్చితే కాస్త ఆఫర్లు తగ్గాయి. ఇదే సమయంలో మునుపటితో పోల్చితే కీర్తి సురేష్ స్కిన్ షో పెంచిందనే వాదన వినిపిస్తుంది. ఈ మధ్య కాలంలో ఆమె నుంచి వచ్చిన సినిమాల్లో ఆమె లుక్ను చూస్తే కీర్తి మారిందనే అభిప్రాయం కలుగక మానదు. ఇలాంటి సమయంలో కీర్తి సురేష్ కి మహానటి స్థాయి పాత్ర మళ్లీ రావాలంటే సాధ్యమేనా అనే అనుమానాలు కొందరు వ్యక్తం చేస్తున్నారు.

## వైరల్ వీడియో : హీరోయిన్ బైసెప్స్, అతడు షాక్



బాలీవుడ్ సూపర్ హిట్ మూవీ 'వెల్కమ్' ఫ్రాంచైజీలో మూడవ చిత్రం 'వెల్కమ్ టు ది జంగిల్' విడుదలకు రెడీ అయ్యింది. జూన్ 26, 2026న విడుదల కాబోతున్న ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాలో సునీల్ శెట్టి, పరేష్ రావల్, రవీనా టాండన్, దిశా పటానీ, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, అర్షద్ వార్సీ తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. తాజాగా సినిమా ట్రైలర్ను విడుదల చేశారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో హీరోయిన్ దిశా పటానీ స్పెషల్ ఎట్రాక్షన్గా నిలిచింది. గ్రీన్ కలర్ ఔట్ ఫిట్లో దిశా అందరి దృష్టిని ఆకర్షించింది. దిశా పటానీ తన ఔట్ ఫిట్తో మాత్రమే కాకుండా తన తోటి నటీ నటులతో మాట్లాడుతూ, వారిని ఆట పట్టిస్తూ మీడియా కెమెరా ల కంట పడింది. ముఖ్యంగా అర్షద్ వార్సీతో ఈమె సంభాషణ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. 'వెల్కమ్ టు ది జంగిల్' సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో గెస్ట్లు మాట్లాడుతూ ఉండగా, వాటిని పట్టించుకోకుండా దిశా పటానీ, అర్షద్ వార్సీలు మాట్లాడుకోవడం కనిపించింది. అర్షద్ కి సరదాగా తన బైసెప్స్ను చూపించిన దిశా పటానీ తాను స్ట్రాంగ్ అన్నట్లుగా చెప్పకనే చెప్పింది. ఆ సమయంలో ఆమె బైసెప్స్ చూసిన అర్షద్ వార్సీ వావ్ నీ కండలు చాలా స్ట్రాంగ్గా ఉన్నాయంటూ ఆశ్చర్యపోయినట్లుగా ఫేస్ ఎక్స్ప్రెషన్ ఇచ్చాడు. దాంతో దిశ బిగ్గరగా నవ్వడం వీడియోలో చూడవచ్చు. ఈ వెంట్లో దిశ పటానీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందంటే, ఇప్పుడు ఈ వీడియో వైరల్ కావడంతో మరింతగా చర్చనీయాంశం అయ్యింది. దిశా తన తోటి నటీనటులతో చిల్గా ఉంటుంది. ఆమె అందరితోనూ సన్నిహితంగా ఉంటుందని అంటారు. ఈ వీడియోను చూస్తే అది నిజమే అనిపిస్తుందని చాలా మంది ఆమె అభిమానులు సోషల్ మీడియా ద్వారా మాట్లాడుకుంటున్నారు. తాజాగా జరిగిన ఈ సినిమా ట్రైలర్ లాంచ్ వేడుక కోసం నిర్మాతలు దాదాపుగా రూ. 1.50 కోట్లు ఖర్చు చేసినట్లుగా బాలీవుడ్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈమధ్య కాలంలో ఈ స్థాయిలో బాలీవుడ్ సినిమా ప్రమోషన్ ఖర్చు చేయడం, అది కూడా ఒక ట్రైలర్ లాంచ్ ఈవెంట్కు ఈ స్థాయిలో ఖర్చు చేయడంతో సినిమా గురించి మీడియాలో ప్రముఖంగా చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో బాలీవుడ్కు చెందిన ప్రముఖ నటీనటులు ఏకంగా 30 మంది కనిపించబోతున్నారని సమాచారం అందుతోంది. ఇప్పటి వరకు వచ్చిన బాలీవుడ్ సినిమాల్లో ఇదే బిగ్గెస్ట్ స్టార్ కాస్ట్ మూవీ అనే ప్రచారం జరుగుతోంది. బాలీవుడ్ సినిమాల పరిస్థితి ఈ మధ్య కాలంలో ఆశించిన స్థాయిలో లేదని, వసూళ్లు గతంతో పోల్చితే తగ్గాయనే విషయం తెల్సిందే. అయినా కూడా ఈ సినిమా సబ్జెక్ట్ పై నమ్మకంతో దర్శకుడు అహ్మద్ ఖాన్ భారీ మొత్తంలో ఖర్చు చేసి మరీ రూపొందించాడని సమాచారం అందుతోంది. ఇక దిశా పటానీ విషయానికి వస్తే ఈ ఏడాది వెల్ కమ్ టు ది జంగిల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అంతే కాకుండా హాలీవుడ్ మూవీ హోలీగార్డ్స్ సాగా: ది పోర్టల్ ఆఫ్ ఫోర్స్ లో నటిస్తోంది. ప్రముఖ హాలీవుడ్ స్టార్ కెవిన్ స్పేసీతో కలిసి ఈ చిత్రంలో దిశా కీలక పాత్రలో కనిపించబోతుంది. ఇప్పటికే ఈ ఏడాదిలో ఓ రోమియో సినిమాలో నటించి కనిపించింది. ఆ సినిమా ఆశించిన స్థాయిలో హిట్ కాలేదు. తెలుగులో ఈమె మళ్లీ నటించేందుకు ఆసక్తిగా ఉన్నప్పటికీ గత చిత్రం కల్కిలో ఈమె పాత్రకు ప్రాధాన్యత లేకపోవడంతో పెద్దగా గుర్తింపు రాలేదు. తెలుగులో ఈమె మళ్లీ ఎప్పటికి నటించేను అనేది క్లారిటీ లేదు. అయితే ప్రస్తుతం పూర్తి దృష్టి హిందీ సినిమాలపై ఉందని ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. హాలీవుడ్ నుంచి మరిన్ని ఆఫర్లు వస్తే తప్పకుండా నటిస్తాను అంటూ ఆ ఇంటర్వ్యూలో పేర్కొంది.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma